# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక

http://www.tfas.net http://www.TeluguJyothi.com November - December 2013

## Thank You! ... Thank You! ... Thank You!

**To all writers who contributed articles, stories, poems, and cover pictures in 2013**

Tenneti Kalyan Kumar
Vanguri Chitten Raju
Cherukupalli Nehru
Bhavaraju Bharati
Manohara Boga
Bhamidipati Kameswari
Bhasu Rao
Chintapalli Girija Sankar
Dasika Syamaladevi
Dupati Seshukumaracharulu
Gavarasana Satyanarayana
Jayalakshmi Gannavarapu (Peri)

Kalasapudi Srinivasa Rao
Jonnalagadda Syamala
Vemuri Venkateswara Rao
Kasinadhuni Radha
Kasinathuni Sambasiva Rao
Komaravolu Saroja
Papineni Siva Sankar
Vaddepalli Krishna
Uma Iyunni
Radika Nori
Vadhulasa
Peri Diwakar

Bhavaraju Bharati
Vaidehi Sasidhar
M. Veerewara Rao
Tammineni Yadukula Bhushan
Gorti Sai Brahmanandam
Tadakamalla Abhi
Ramadasu Madhavi Krishna
Sai Lakshmi
Vemuri Venkata Ramanadham
Jhansi Yelamanchi
Dokka Srinivasa Phani Kumar
Y. V. Ramana

**Cover Page Artists:** Turaga Chalam, Bapu

**To all donors who sponsored advertisements:**

**Auto:**
RDS Service Center
Basanth Bhatt (Teach me Driving)

**Dental:**
Dental Illuminations
Esthetic Dental Care
Raritan Valley Orthodentics

**Law:** Jenetha Kancharla

**Medical:**
Internal Medicine Group
Plainsboro Princeton Medical Assoc.
Ravi Chennapragada
Subrahmanyam Ganti
Livinston Pediatrics
Gastromed Healthcare
Simhadri Gupta
Gauthami Rao

**Accounting:**
Balachandar Jayaraman

**Financial:**
Venkaiah Dama
George Joseph (MetLife)
All State Lenders Corp (ASLC)

**Realtors:**
Asha Vikuntam (Century21)
ERA: Anand & Rao Team
Rajagopal Kanukollu (Century21)
Roopa Nampally (Weichert Realtors)

**Dance:** Siddhendra Kuchipudi Art Academy

**Travel:**
Shanthi Travel
Krishna Tours & Travels

**Jewelry:** SONA Jewelers

**Home improvement:** Cosmic Stone & Tile

**Indian food/catering:** Suma Foods

**To those who typed articles:** Dasika Rao, Bharati Bhavaraju, Radha Kasinadhuni, Vaidehi Sasidhar and all writers who typed their own articles!

**For producing softcopy:** Diwakar Peri

**For managing online Telugu Jyothi:** Anantha Sudhaker Uppala, Satya Nemana

**For Editing and leading the Effort to bring Telugu Jyothi** Dr. Murty Bhavaraju

# DENTISTRY FOR THE ENTIRE FAMILY

Member of ADA, NJDA & AEGD



## DENTAL ILLUMINATIONS

### Madhavi V. Kadiyala DDS & Associates

### General and Cosmetic Dentistry

- Digital Radiography X-Ray with Less Radiation
- Oral Hygiene, Sealants. Fluoride
- Bonding, Porcelain Veneers & Lumineers
- Teeth Whitening
- Periodontal Treatment
- One Visit Root Canals
- Metal Filling Replaced with White Restorations
- Surgical & Non Surgical Extractions
- Porcelain Crowns, Bridges & Complete Dentures

**Walk-ins & New Patients Welcome  Most Insurance Plans Accepted**

**Please Call For Appointments at Two Convenient Locations**

660 Princeton Meadows
Shopping Center, **609-275-9688**
Plainsboro Road
**Plainsboro, NJ 08536**

Hopewell Crossing
800 K Denow Road **609-303-0571**
(Next to Stop & Shop)
**Pennington, NJ 08534**

## PLAINSBORO PRINCETON MEDICAL ASSOC.

**Dr. Aruna Chakrala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Sureka Reddy, MD**
BOARD CERTIFIED FAMILY MEDICINE

**Dr. Sangeeta Buddala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Pramila Veera Swamy, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

***OPEN 7 DAYS A WEEK!***

Blood Draws • 2D Echo Cardiograms • EKG • All Immunization Including Travel Vaccines • Minor Skin Procedures Including Wart Removals, ***LASER SERVICES,*** Dietician, Diabetic Management, Joint Injections, Pap Smears

666 Plainsboro Road, Suite 1020 • Plainsboro, NJ 08536

***CALL TODAY 609-799-5000***

**OFFICE HOURS: MON-FRI 8AM-8PM, SAT & SUN 8AM-2PM**
**LANGUAGES: ENGLISH, TELUGU, HINDI, MARATHI, SPANISH**
**AGE GROUPS : 8 YEARS & ABOVE**

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**
(A tax exempt and not for profit corporation)

*54 Erie Ave, Rockaway, NJ 07866*

# తెలుగు జ్యోతి

**సంపుటి:** 30 **సంచిక: 6**

**నవంబర్ – డిసెంబర్** 2013



**Board of Trustees**
**April 2012 – March 2014**

**President**
***Manju Bhargava***
*54 Erie Ave*
*Rockaway, NJ 07866*
*(973) 983-0596*
*president@tfas.net*

**Vice-President**
***Vasant Naidu Tanna***
*287 Pinelli Drive*
*Piscataway, NJ 08854*
*(732) 319-8155*
*vicepresident@tfas.net*

**Secretary**
***Srinivasarao Gandi***
*208 Margaret Ct.*
*South Plainfield, NJ 07080*
*(732) 221-8017*
*secretary@tfas.net*

**Treasurer**
***Suresh Makam***
*13 Alexis Lane*
*Edison, NJ 08820*
*(732) 494-1370*
*treasurer@tfas.net*

**Annual Events**
***Bindu Madiraju***
*(732) 609-1836*
*events@tfas.net*

**Youth Services**
***Kanaka Tatikola***
*(908) 720-5050*
*youth@tfas.net*

**Membership Services**
***Ananta Sudhaker Uppala***
*(908) 251-5330*
*membership@tfas.net*

**IT Services**
***Satya Nemana***
*(732) 762-7104*
*info@tfas.net*

**Community Affairs**
***Ramesh Chandra***
*(732) 900-2109*
*community@tfas.net*

**Advisors**
***Mr. Damodar Gedala***
***Dr. Suneetha Kanumuri***
**Mr. Rohinikumar Vemula**

**Founder Editor:**
**Late Kidambi Raghunath**



**Editor: Diwakar Peri**, *Phone (732) 329-3464*
*Mail articles to: 29 Yorktown Road, Monmouth Jn, NJ 08807 or diwakar.peri@gmail.com*

**Associate Editors: Anantha Sudhaker Uppala;** *Production Support;* **Radha Kasinadhuni** - *Essays & Community News;* **Syamaladevi Dasika** - *Stories;* **Dr. Vaidehi Sasidhar** – *Poems.* **Kanaka Tatikola** *and* **Vasant Naidu Tanna** *representing TFAS Board of Trustees.*


## మా మాట

"మనస్వీ కార్యార్థీ నగణయతి దుఃఖం నచ సుఖం "– ఒక పని సాధించాలనుకునే వారు సుఖదుఃఖాలని పట్టించుకోరన్నది ఆర్ష వాక్యం. అలాగే వాళ్ళు ఏ పనికీ తమకు సమయం చాలదని అనడం కూడా వినం. చాలామంది తమ పనులు చేసుకోవడానికే సమయం చాలడం లేదని చికాకు పడుతూంటారు. అలాంటి సమాజంలోనే తమ ఆజీవిక కోసం, సంపాదనకోసం చేసే వృత్తి తో బాటు సాంకేతికరంగంలో ఎన్నదగిన IEEE టెక్నికల్ జర్నల్ కి సంపాదకుడిగా వుండటం, పవర్ ఇంజనీరింగ్ లో కొత్తవిధానాల్ని కనిపెట్టడంవంటి వ్యావృత్తులతో బాటు వున్న కొద్ది ఖాళీ సమయంలోనూ తెలుగు జ్యోతికి సంపాదక బాధ్యత నిర్వహించడం వంటి పనులు చేయగలిగే వారూ వుంటారు. వారే "భావరాజు మూర్తి" అని పిలవబడే భావరాజు పరబ్రహ్మ మూర్తి గారు. ఇంతేగాక వారు గత నెలలో సాంకేతిక రంగంలో అత్యంత ప్రతిష్టాకరమయిన "నేషనల్ అకాడమీ ఆఫ్ ఇంజనీరింగ్ " లో క్లాస్ ఆఫ్ 2013 ఆజీవిక సభ్యుడిగా ఎన్నిక కావడం జరిగింది. ఈ గొప్ప కార్యాన్ని సాధించిన మూర్తిగారు తెలుగువారవటం, మన వారవటం మనం గర్వించదగ్గ విషయం. ఇది స్ఫూర్తిగా తీసుకుని మనవాళ్ళు ముఖ్యంగా మన యువతరం, ఇంకా ఎందఱో, ఇలాంటి ఎన్నో మహత్కార్యాల్ని సాధిస్తారని ఆశిద్దాం. తెలుగు జ్యోతి తరపున శ్రీ భావరాజు పరబ్రహ్మ మూర్తి గారికి మా శుభాకాంక్షలు. ఆయన ఇంకా ఎన్నో గొప్ప పురస్కారాలు అందుకుని విదేశాంధ్రుడి కేతనాన్ని కొత్త ఎత్తుల్లో ఎగరేయ్యాలని ఆశిద్దాం.

తెలుగు కళా సమితి నూతన కార్యవర్గ ఎన్నికల విధి విధానాలు, నామినేషన్ ఫారం ఈ సంచిక మధ్య పేజీల్లో ఇవ్వబడ్డాయి. తేదీలు గమనించండి. గత సంవత్సర కాలంలో తమ రచనలని, చిత్రాలని, ప్రకటనలని తెలుగు జ్యోతిలో ప్రచురించి, జ్యోతి ఉన్నతి కి సహకరించిన వారందరికీ మా కృతజ్ఞతలు.

మనలో చాలామందికి, ముఖ్యంగా ఏభై వసంతాలు పైన బడ్డ వాళ్లకి ఒక్కసారైనా అనిపిస్తుంది – "మన పల్లె కి పోయి మిగిలిన జీవితం చీకు చింతా లేకుండా" గడపాలని. పల్లెల్లో జీవితం గురించిన రచన డాక్టర్ గవరసానవారి "పల్లెల్లో జీవితమే హాయి! ". అయితే మహాత్మా గాంధీ గారిచే ఒకప్పుడు భారతదేశ ఆత్మగా వర్ణించబడ్డ ఈ పల్లెల్ని, ఈ పల్లెల్లో జీవితాల్ని సంస్కరించడం ఎల్లా అన్నదే సమస్య. అంతటా టెక్నాలజీ జ్వరం – ఐ.టీ . ఫీవరూ పట్టిన కాలంలో వ్యవసాయం వంటి వృత్తులు టెక్ట్స్ బుక్కుల్లోనే మిగిలిపోయే ప్రమాదం వుంది . తద్వారా ఆహార భద్రతలోపించి జేబులో డబ్బున్నా - ఫుడ్డుకి లాటరీ కొట్ట వలసి వచ్చే దౌర్భాగ్యం పట్టచ్చు. దీని గురించి కొంచం ఆలోచంచండి .

మళ్ళీ వచ్చే సంవత్సరం కొత్త ఆశలతో, ఆలోచ నలతో కలుద్దాం. అంత వరకూ శలవు . నూతన సంవత్సర శుభాకాంక్షలతో ...

భవదీయుడు దివాకర్ పేరి

విషయసూచిక


| | |
|---|---|
| మామాట | 3 |
| TFAS President's Message | 5 |
| ఈజీ బాస్ భావరాజు గారు శ్రీమతి శ్యామలాదేవి దశిక | 5 |
| మనుచరిత్రలో లోకోక్తులు వేమూరి వేంకట రామనాథం | 7 |
| లలితగీత లక్షణం శ్రీవడ్డేపల్లి కృష్ణ | 11 |
| నేను వెలిగించిన దీపం ? డా. శ్రీ చింతపల్లి గిరిజా శంకర్ | 14 |
| యప్పి పప్పి శ్రీమతి రాధిక నోరి | 18 |
| *Board of Trustee election Details* | 21 |
| *Board Of trustee Election Form* | 22 |
| పల్లెల్లో జీవితమే హాయి! ...గవరసాన సత్యనారాయణ | 24 |
| అమెరికాంధ్ర సాహిత్యంలో 'హాస్యం' డా. కళ్యాణ్ కుమార్ | 27 |


కవర్ పేజీ: **తెలుగు జ్యోతి కిరణాలు 2013**


*The articles published and the views expressed are those of the authors and not necessarily reflect the opinions of the editors or TFAS.*



Stephen R. Shapiro, MD



Lawrence S. Kluger, MD



Jeffrey S. Unger, MD



Surya P. Irakam MD
FACP, FACG



Robert S. Wiesen, MD

# Gastromed Healthcare, P.A.

Excellence in Gastroenterology

## PREVENTION & TREATMENT OF DIGESTIVE DISEASES:

- Abdominal Pain Evaluation
- Acid Reflux & Ulcer Treatment
- Liver Disease Treatment & Evaluating
- Colon Cancer Screening
- Gastrointestinal Bleeding Management
- Hemorrhoid & Fissure Treatment
- Irritable Bowel Syndrome
- Ulcerative Colitis & Crohn's Disease
- Gallstones & Gall Bladder Disease
- Pancreatic Diseases

**www.gastromedhealthcare.com**

**Gastromed@aol.com**

286 East Main Street, Somerville, NJ
(908) 231-1999

515 Church Street, Bound Brook, NJ
(732) 356-0420

203 Towne Center Dr., Hillsborough, NJ
(908) 359-1639

1140 Stelton Rd., Suite 101, Piscataway, NJ
(732) 339-8810



Dear Friends and Members,
మీ అందరికీ దీపావళి శుభాకాంక్షలు.

By the time you receive this edition we would have completed the Annual TFAS cultural competitions. It is with great pride and honor I would like to share a prestigious and one of a kind achievement of our own Dr. Sri Murthy Bhavaraju. A long term well-wisher and founding member of TFAS. Dr. Murthy Bhavaraju was inducted into the National Academy of Engineering, Class of 2013 on Sunday October 6, 2013 in Washington, DC. This year he will be retiring as TJ Editor after 10 straight years of dedicated service.

The Executive Committee is working very hard to put together a GALA show by our children, along with celebrities and musicians from Tollywood on Nov 10, 2013, for Deepavali. We are also starting our preparation for Jan 2013 Sankranthi and Trimurthy day programs. I along with the rest of the trustees thank you your support and request you to attend Deepavali Program and make it a Grand success. Details can be found on www.tfasnj.org

Sincerely, Manju Bhargava, TFAS President


## ఈజీ బాస్ భావరాజు గారు

శ్రీమతి శ్యామలాదేవి దశిక

రెండువేల నాలుగులో ఓ రోజు మూర్తి భావరాజు గారు నన్ను పిలిచి తెలుగు జ్యోతి ఎడిటోరియల్ బోర్డ్ లో చేరమని అడిగారు. వెంటనే నా మనసు “అమ్మబాబోయ్! నేను అసోసియేట్ ఎడిటర్ గానా?“ అని అంది! కిడాంబి రఘునాద్ గారి ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా వచ్చే తెలుగుజ్యోతి చదువుతూ ఆనందించడమే గాని దాని వెనక నడిచే తతంగంతో నాకు ఏమాత్రం పరిచయమూ లేదూ, దాని గురించిన పరిజ్ఞానమూ లేదు. తెలుగుజ్యోతికి హటాత్తుగా ఎదురైన ఆపద సమయంలో మూర్తిగారు ఏమాత్రం వెనుకాడకుండా పత్రికా బాధ్యతను తీసుకున్నారు. అటువంటి మూర్తిగారు నన్ను అడిగినప్పుడు నాకు చేతనైన సాయం చెయ్యడం, కనీసం ప్రయత్నం అన్నా చెయ్యడం నా కర్తవ్యం అని అదే మనసు నన్ను హెచ్చరించింది. అందుకే సరే అన్నాను. నా జ్ఞానాన్ని పక్కన పెడితే నేను భయపడటానికి అసలు కారణం అప్పటికే నాకు ఇద్దరు బాసులుండటం. ఇంట్లో ఒకళ్ళు.... ఆఫీసులో ఒకళ్ళతో.... సతమతమవుతున్న నేను ఇంకో బాస్ కింద పనిచెయ్యగలనా అని! అయితే మూర్తిగారి విషయంలో అది కేవలం నా అపోహ అని త్వరగానే తెలుసుకున్నాను. సాధారణంగా బాస్ లు “ఇదిగో! ఇది నీ బాధ్యత, ఎలా చేస్తావన్నది నీ ఇష్టం” అంటూనే అడుగడుక్కీ ఆంక్షలు విధిస్తుంటారు. కానీ మూర్తిగారు అలా కాకుండా నా మీద నమ్మకంతో కావలసిన వెసులుబాటుని, స్వేచ్ఛ ని ఇచ్చి ఎదిగే అవకాశం ఇచ్చారు. నా మనసులోని అభిప్రాయాన్ని చెప్పటానికి నేను ఎప్పుడూ ఇబ్బంది పడవలసిన అవసరం కలగలేదు. మాతో సంప్రదించకుండా నిర్ణయం తీసుకోవడంకాని, మాకు తెలియ పరచకుండా నిర్ణయాన్ని ప్రకటించడం గాని ఎన్నడూ చెయ్యకపోవడం వారిలోని ప్రత్యేకత.

మూర్తిగారి ఆధ్వర్యంలో పాతిక సంవత్సరాలు నిండిన తెలుగుజ్యోతి అచ్చ తెలుగు రీతిలో అందంగా ముస్తాబై, పుట్టినరోజు పండుగ చేసుకుంది. అలాగే తెలుగు కళాసమితి జరిపిన సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంలో తెలుగు జ్యోతి కొత్త అందాలతో ప్రత్యేక సంచికగా అతిధులను అలరించింది . ఈ పదేళ్లలో కొన్ని అవసరమైన మార్పులు, చేర్పులు చెయ్యడం ... కొంతమంది కొత్త రచయితల్ని, కొత్త ఆర్టికిల్స్ ని పాఠకులకు పరిచయం చేయడం జరిగింది. ఈ పత్రికను రెండు నెలల కొకసారి ప్రచురించడంలో ఎన్ని ఇబ్బందులొచ్చినా, ఎన్ని సమస్యలు ఎదురైనా ఆయన ఎప్పుడూ చికాకు పడటంగాని, గాబరా పడటం గానీ నేను చూడలేదు. నిండుకుండలా ... కామ్ గా... చిరునవ్వుతో అసలు- సిసలైన తండ్రిలా తెలుగు జ్యోతిని ఇన్నినాళ్ళు సాకుతూ వచ్చారు. ఇంత పెద్ద బాధ్యతను నెరవేర్చే పనిలో పడి తన సొంత రచనా కార్యక్రమాన్ని నెమ్మది నెమ్మదిగా పక్కకు పెట్టేస్తూ వచ్చారు. ముందు ముందు భావరాజు గారు తన రచనలను తెలుగుజ్యోతి కి బహుమతిగా ఇస్తారని, ఇవ్వాలని కోరుకుంటూన్నాను.

నిజంగానే పిల్లకాకినైన నన్ను (సమర్ధత విషయంలోనండోయ్!) తెలుగుజ్యోతి పత్రికలో ఓ భాగస్తురాలిని చేసినందుకు శ్రీభావరాజు పరబ్రహ్మమూర్తి గారికి నా కృతజ్ఞతలు, నమస్కారములు తెలుపుకుంటున్నాను.


Make every moment precious.
SONA
JEWELERS
GIA
TACORI
16, Marconi Avenue, Iselin, New Jersey - 08830. Tel : 732 - 2832607, 2832501. Fax : 732 -2837383. E-mail : info@sonajewelers.com Website : www. sonajewelers.com

## మనుచరిత్రలో లోకోక్తులు (రెండవ భాగం)

ఆచార్య శ్రీ వేమూరి వేంకట రామనాథం

(గత సంచిక తరువాయి )

17. "***ఇనుప కచ్చడాల్ కట్టుకొను మునిమ్రుచ్చులెల్ల, దామరస నేత్రలిండ్ల బందాలు గారె***" (2-73). పరాశరుడు,విశ్వామిత్రుడు, మాందకర్ణి వంటి ఉదాహరణలు వెల్లడించి వారందఱు అనుభవించిన కన్యాకేళి కారణంగా వారి ఘనత తక్కువ అయిందా, నీవు వారి కంటె గొప్పవాడివా, అని వెక్కిఱిస్తూ, ఎంత ఇనుపకచ్చడాలు కట్టుకున్నా, ఎంత మునీశ్వరులైనా, ఆడువారి ముందు బంధితులు కారే, అందఱు "దొంగలు" అని యీసడిస్తుంది. యజ్ఞాలు చేసిన నీకు యీ మాత్రం తెలియదా యీ మునిశ్రేష్ఠులను గుఱించి, అని గుర్తుచేస్తుంది.

18. " ***... పని వెన్నతోడ, బెట్టినది మాకు***" (2-43). వరూధిని తనకు, తన తోడి వారికి (మాకు) మన్మధుని శాస్త్రములోని పలుకులు వల్లించే "పని" తమకు చిరకాలంగా అభ్యసనము, స్వంతము అయినది, అని తన వివరాల పట్టికలో పేర్కొంటుంది. అనగా అది తమకు సహజమని, అందులో ఏమీ క్రొత్తందనం లేదు, అని వక్కాణిస్తుంది.

19. "***యజ్ఞకోటులం బావనులౌటకున్ ఫలము మాకవుగిళ్ళ సుఖంబులు కదా***"(2-54) నీ యెలప్రాయమంతా యజ్ఞాలలో ఎందుకు వ్యర్థం చేసుకుంటావు, ఆ యజ్ఞాల ఫలము మమ్ము పొందటానికే గదా, అంటుంది వరూధిని. యజ్ఞఫలంగా స్వర్గం ప్రాప్తిస్తుందని, అక్కడ తమలాంటి వారితో భోగించటం తటస్థిస్తుంది అని వాదిస్తుంది. ఇక్కడనే "***గాలిసోకినన్ వెన్నవలెన్ గరంగు నలివేణులఁ గౌగిట జేర్చుభాగ్య*** "మున్నది గదా(2-57) తానే ప్రత్యక్ష ఉదాహరణం! ఇది అంత సులభంగా కలుగుతుందా, అని ప్రశ్నిస్తుంది. అయితే, ఒక తార్కికాంశం ఉంది . యజ్ఞాలఫలం తనలాంటి వారితో స్వర్గంలో రమించుట సుమా, అని, ఆమె డొంక తిరుగుడు వాదంలో ఉద్ఘాటించఁ జూస్తుంది.

20. "***అంధునకు కొఱయె వెన్నెల?***" (2-56) "***సంసారాంధువు***"న పడియున్నావు, నీకు వెన్నెల విలువ, సొగసు తెలుసునా? అని గూటిస్తుంది వరూధిని. వెన్నెల యెంత సుందరమైనదో, గ్రుడ్డివానికి తెలుస్తుందా అన్న ప్రకృతి సిద్ధమైన విషయం వెడలగ్రక్కుతుంది.

21. "***సశరీర స్వర్గసుఖము***" (2-58) వ్రతములతో ఎందుకు కృశించిపోతావు, స్వర్గంలో లభించే సుఖం నీకు, నీ దేహంతోనే అనుభవించే అవకాశం సమకూడగా, ఎందుకు వదులుకుంటావు, అని వాదిస్తుంది వరూధిని. నీ శరీరం విడిచిపెట్టి స్వర్గానికి పోనక్కఱ లేదు, ఆ సుఖాలన్నీ యిక్కడే యీ నీ శరీరం తోనే అనుభవించవచ్చును, నన్ను కలిసి, మ్రోగుతుంది - స్వర్గప్రాప్తి కేవలం తనవంటి తరుణులతో గడపలోనికే యన్నట్లు!

22. "***ఇంత తలపోయవు, నీ చదువేల చెప్పుమా.***"(2-72). యజ్ఞాలు, తపస్సులు చేశానంటావు, "***భూతదయార్ద్ర బుద్ధి***" కల్గియుంటే, ఎన్నో పుణ్యాలు చేసినవాని "సద్గతి" యే నీకూ లభిస్తుంది; ఈ మాత్రం ఆలోచించలేవా, ఎందుకు నీ చదువు, అంటుంది. ఇక్కడ చదువు అన్న పదం మీద ఒక విచిత్ర వ్యాఖ్య. భూతదయ కల్గి వరూధినిని స్వీకరించాలి అన్నది చదువు వలన గ్రహించదగిన విషయం అంది ఆమె వాదం; "***అనిన నేమియు ననక***" అని ప్రవరుని స్పందనను పెద్దన సూచించి(2-74) చదువు వలన గ్రహింపదగిన దిదికాదని, "భూతదయ" యొక్క అంతర్గత భావం కనబడిన కామినిని కవియటంకాదని, పెద్దన చక్కగా ధ్వనించాడు.

23. "***మృతిలేని నాదు చెల్వింతయు శూన్యగేహమున కెత్తిన దీపికయయ్యె***" (3-8). ప్రవరుడు తనను నిరాకరించి వెళ్ళిపోయిన పిదప వరూధిని విరహవేదనలో ఇలా అనుకుంటుంది. మానవ స్త్రీలతో తన్ను పోల్చుకుని, వారెంత తపంబు చేసి జనించినారో, కాంతుడు తిరస్కరిస్తే దేహము వీడగలరు, నేనో "***అమర్త్య భామిని***"నని తన అందమిలా అయిపోయినదే యని విలపిస్తుంది. తన బ్రదుకిక శూన్య గృహమని , అందులో నిష్ఫలం గా దీపం పెట్టిన తీరున తన అందం పరిణమించింది, అని విచారిస్తుంది. ఈ వాక్యంలో ఒక గంభీరమైన భావం దాగియుంది. ప్రతిభకు నోచుకొనని జీవితక్రమంలో ఎన్ని పై మెఱుగులు దిద్దుకొన్నా ఫలితం శూన్యం, అన్న గర్భితసత్యం ఈ వాక్యంలో ఇమిడియుంది.




# LAW OFFICES OF JANETHA R. KANCHARLA

## SERVICES AVAILABLE

- Business Immigration
- Family Based Immigration
- Consular Processing
- Immigrant Visas
- Non-Immigrant Visas
- Naturalization

## IMMIGRATION SOLUTIONS THAT WORK FOR YOU.

The Law Offices of Janetha R. Kancharla is located in Herndon Virginia / Washington DC. Firm handles a variety of immigration matters, including employment and family based cases, as well as the areas of adjustment of status and naturalization.

AILA

The mission of the Law Offices of Janetha R. Kancharla is to continue to provide our clients with the highest level of personal and professional service for their Immigration needs. Please contact us to discuss any specific situation to see how we may be able to assist in reaching a resolution.



13800 COPPERMINE RD, SUITE # 177, HERNDON, VA 20171
PHONE: (703) 880-6409

EMAIL: JANETHA@JANETHALAW.COM

**WWW.JANETHALAW.COM**

24. "*ఇంత కనువేదురు సెల్లునటమ్మ యింతికిన్*"(3-33) వరూధిని ప్రవరుని చూచిన మాత్రాన ఎంత ప్రణయకీలలకు లోన యిందో కనిపెట్టి, ఆమెను పరామర్శించ వచ్చిన చెలులు, "వానిని చూచి నంత మాత్రాన నీకింత ఉన్మాదం కలగటం సవ్యమా? స్త్రీకి ఇలాంటి పిటికితనం భావ్యమా? ఇంటికి పోదము రమ్మ"ని హెచ్చ రిస్తారు.

25. "*దైవము దోసకారులకె తోడైవచ్చు నెప్పటునన్*"(3-47) శివుడు కంటిమంటలో నిన్ను జడిపించినా, స్వాహాదేవి అనే ప్రియురాలు గల అగ్ని నిన్ను రక్షించదలచాడేమో, లేకపోతే నీవు తిరిగి "దేహంబుతో" ఎలా ఉంటావు , దేవుడు కూడ దోసాలు చేసే వారికే తోడుగా ఉంటాడు, అని వరూధిని తన విరహవ్యధలో అగ్ని ని సంబోధించి పల్కుతుంది. ఇది అలంకారప్రాయమైన యీసడిం పు, నిజానికి దేవుడు మోసకారుల పక్షమా? కాని నిత్యజీవనం లో మోసకారులకు విజయం కలుగుతూ ఉండటం మనం గమ నించనిది కాదు. ఆ గమనికకు అనుగుణమైన యీసడింపు ఇక్క డ ఉంది.

26. "*కాలొక చోట నిల్చునె*" (3-64) దుఃఖంలో మునిగియున్న వరూధినికి సఖులు ఓదార్పు మాటలు పలుకుతూ, అంటారు, "ఆఁ వాడే తిరిగి వస్తాడు. నిన్ను చూసే వఱకు వాని కాలు నిల్చి యుంటుందా? ఇక్కడ "కాలు"తో పాటు మనసు కూడ అని మనం అన్వయం చేసికోవచ్చు. బుద్ధి తిరిగి మళ్ళీ రాక పోడులే అన్న ధ్వని సఖుల సాంత్వనవచనాలలో ఉంది. ఈ వాక్యంలో ప్రవ రుని వంటి వ్యక్తి పునర్దర్శనం ధ్వనిగర్భితంగా ఉంది కూడ. జరుగబోయే కథ కిదొక సూక్ష్మసూచన అనవచ్చును. ఇలాంటి భావిసూచనలు మనుచరిత్రలో ఎన్నో ఉన్నాయి.

27. "*క్షణక్షణముల్ జవరాండ్ర చిత్తముల్*" (3-67) ఇది వరూధినీ కాముకుడైన గంధర్వుడు తలచిన తీరు. స్త్రీలు ఏ వేళ ఏ రీతిని ప్రవర్తిస్తారో మనం చెప్పలేము, ప్రతి నిముసము మారే మన స్సులు కలవారు స్త్రీలు, అని హుటాహుటిని తన అదృష్టం నమ్ము కుని ముందంజ వేస్తాడు. కాని అతి జాగ్రత్తగా ఉపాయం పన్నాలి యని తనకు తానే చెప్పుకుంటాడు. ఫలితం మనకు తెలుసు గదా, ప్రవరుని వేసం ధరించి ముందుకు అంగవేస్తాడు.

28. "*హోరాహోరిగాఁ బోరి*" (3-94) గట్టిగా, ఎదుర్కొనటం సూచించే మాటలివి. మన దైనిక సంభాషణలలో ఎంత తఱచుగా ఈ మాటలు ఉపయోగిస్తాము.

29. "*వలదంచు బెనంగ నేను సన్యాసినె* ?" (3-99) మాయా ప్రవరుడు వరూధినితో పల్కిన పల్కులివి. నీ రతివలని సుఖం వద్దనటానికి నేను సర్వసంగ పరిత్యాగినా, అంటాడు. సన్యాసికి ఇలాంటి శరీరసుఖాపేక్ష ఉండదన్న ధ్వని యీ వాక్యంలో ఉంది. అన్నీ వదలుకొన్నవాడు సన్యాసి యన్న సామాన్య అభిప్రాయా న్ని అనుసరించి యీ ప్రశ్నావాక్యం వ్రాశాడు పెద్దన.

30. "*వ్రతము చెడ సౌఖ్యమైనను వలయుఁ గలుగ*"(3-103). ఇదీ మాయా ప్రవరుని కపట వాక్యమే. నా వ్రతం ఎలాగో చెప్పు తున్నది, పోనీ ఫలమైనా వలసినంతగా కలుగవలె గదా అని ఒక షరతు పెడతాడు, నీ సమ్మతిని నేను వెళ్ళిపోయే వఱకు నను నీవు వదలరాదు, అని - అనగా ఏదో క్షణమాత్ర సౌఖ్యం కాక, కొంత కాలమైనా తన కామె శారీరక సాంగత్యం నిల్చి యుండాలి అని వాని వాంఛ. "*వ్రతం చెడ్డా సుఖం దక్కాలి*" అన్న మన సాధారణ సంభాషణ వాక్యం ఇది.

31. "*రెంటికిన్ జెడిన రేవఁడ నౌదునె*"(3-105). తన తపోనిష్ఠ యొక ప్రక్క, వరూధినితో "చిరసౌఖ్యముల్" గనుట మఱొక ప్రక్క. అటుఇటు భ్రష్టుని కాకూడదు, అని వాదించాడు మాయా ప్రవ రుడు. ఈ వాక్యప్రయోగం మన సాధారణ సంభాషణలోని వాక్యాని కెంత దగ్గఱగా - అచ్చులాగా - ఉన్నదో చూడండి.

32. "*లెస్స యుండునె గృహకర్త లేని బ్రదుకు?* (3-129) వరూధిని నుండి పాటి పోవదలచిన సమయంలో మాయా ప్రవరుడు ఎన్నో కల్లబొల్లి మాటలు చెప్పాడు - తన గృహము, పొలము, అన్నీ క్షీణించిపోతున్నాయి. తన వంటి "గృహకర్త" లేనిదే అక్కడి జీవితం సవ్యంగా ఉండగలదా, అని జాలి కలిగించే ట్లు సంభాషించటంలో ఈ "నీతి" ఉచ్చరిస్తాడు.

33. "*తొండము లేని యేనుగుల్*" (4-18) ఎలుకల దొరచేసిన మొఱలోని వాక్యమిది. "వరాహ పోతములు" ధాన్యములను చప్పరిస్తున్నాయి అన్న బాధా సూచక వాక్యాలలో, వాటికి తొండ ములు లేవు గాని యేనుగులవంటివి, అని విన్నపిస్తాడు.

**Roopa Nampally**

**Weichert Sales Associate**



Your Local Neighborhood Specialist
Weichert Realtors
431 Route 18 East Brunswick, NJ 08816
732-547-7800 (Office)
732-397-9185 (Cell)
Website: www.roopanampally.net
E-Mail: nroopa@comcast.net
Fluent in Telugu and Hindi

# *Internal Medicine Group*

**Board Certified**

Dr. Arvind Doshi M.D.
Dr. Priti Mehta M.D.
Dr. Sujatha Muppala M.D.

Health is the only everlasting wealth. An ounce of Prevention is worth a pound of cure

- High Blood Pressure, Diabetes and High cholesterol are "Silent Killers" and tight control will prevent heart attacks and stroke
- Hospital affiliations with St. Peter Hospital, JFK Medical Center and Princeton Hospital
- Learn the Secrets of Nutrition to achieve desired Weight Loss
- Learn about all the Cardiovascular risk factors responsible for clogging the arteries

**Office Hours:**

Monday – Friday : 9.00 AM to 5.00 PM
Saturday : 9.00 AM to 2.00 PM

5 Stanworth Road
Kendall Park, NJ 08824
Phone: (732) 297-2343

906 Oak Tree Road, Suite K
South Plainfield, NJ 07080
Phone: (908) 822-2277

చూపునకు చిన్నగా ఉండి, గంభీరాకృతి లేక పోయినా, దృఢమైన పనులను చేసే సందర్భం సూచించే పదసంచయమిది.

34. "***ధరణీ నాయకులకు నార్తరక్షణంబులె క్రతువుల్***" (4-74). విపన్నయైన మనోరమ స్వరోచితో తన భయమును వెల్లడిస్తూ పల్కిన వాక్యమిది. రాజులు వేటే క్రతువులు చేయనక్కఱలేదు, దుఃఖములోనున్నవారికి రక్షణ కల్పించటమే వాటికి క్రతువులతో సమానం, అంటుంది. క్రతువు పై ఎంత నిష్ఠ ఉండవలెనో, క్రతువు వలన ఎంతఫలము కల్గుతుందో, ఆర్తులను రక్షించటం మీద రాజులకు అంత పట్టుదల ఉండాలి, అందువలన వారికి క్రతువు లొసగే పుణ్యఫలం దక్కుతుంది, అని భావం.

35. "***ఊరక యీ పసి బిడ్డఁ, గొట్టగాఁ, జేయెటులాడె***" ( 4-86) బూచి వోలెనున్న జీర్ణముని యొకనిని బాల్యచాపలమున పట్టిన మనోరమను అతడు "పసరము గొట్టినట్టు" కొట్టగా, ఆమె సఖులు వానితో అన్న మాటలివి; నీవేమని తలపోసినా, నీ చేయి యెలా వచ్చిందయ్యా ఈమెను కొట్టటానికి, అని.

36. "***పాము కడు ముదిని కడపట గామగు చందమున***" (4-88). ఆమెను కొట్టిన మునిని వర్ణించిన పోలిక యిదొకటి, పాము చివరకు పిశాచమవుతుందన్నదని .

37. "***అమ్మను జానునుండు***" "***రౌద్రమునఁ, గెరలి***" "***పట పటఁ, గపాల పంక్తులఁ, బగుల కొఱికె***". ఇది ధ్వని ప్రధానమైన సాధారణమైన మాటల ధోరణి గదా.

38. " ***మూడు కాళ్ళ ముసలికిన్***" (6-53). పండిన వయసు లోని వ్యక్తికి వర్ణన. మన మాటలలో ఎంతో సాధారాణమైన ప్రయోగమిది.

39. "***మెలఁ, తకుఁ, బతికిన్ వలపు సమంబగుట జన్మవాసన***" (6-66). ఒకరిపై మఱొకరికి ఎక్కువ ప్రేమ యుండటం సామాన్యలక్షణంగాని, ఇద్దఱకు అచ్చముగా సమానమైన ప్రేమ – ఒకరొకరి యెడ - చాల అరుదైన సౌభాగ్యమని యీ పలుకులోని భావం.

తుది నొక మాట. ఈ మొత్తము ఉదాహరణలలో అన్నీ అచ్చంగా సమానంగా లోకోక్తులు కాక పోవచ్చును. కొన్ని మనసుకు అంటే అలంకారాలుగా ధ్వనించ వచ్చును. మఱొక "షరా" . మఱింత వ్యగ్రతతో వెదికితే పైన సూచించిన ఉదాహరణల వంటివి మఱికొన్ని ఈ కావ్యంలో పరిశోధకులకు కనపడగలవు.

ఈ వ్యాసంలో వాడిన "లోకోక్తులు" అన్న పదం వివిధమైన పదసంచయాలకు చెందుతుంది. కొన్ని కేవలం రెండు మూడు మాత్రమే - వాడుకలో ఉన్నవి - కావచ్చును. ఈ అన్నింటిలో మూలోద్దేశం రచన రసవంతంగా తట్టేట్లు చేయటం; సూచించిన కధాభాగంలో, లేక సన్ని వేశంలో, గ్రాహ్యతా సౌలభ్యం పెంపొందిచటం, వర్ణిత విషయం చదువరికి పది మాటల అవసరం లేకుండానే తట్టునట్లు చేయటం.

## లలితగీత లక్షణం

డా. శ్రీ వడ్డేపల్లి కృష్ణ ,హైదరాబాదు, ఇండియా

(జులై–ఆగస్టు సంచిక తరువాయి)

లిఖితవాఙ్మయం కంటే మౌఖిక వాఙ్మయమే ప్రాచీనమైంది. మౌఖిక వాఙ్మయంలో చాలా వరకు గేయ వాఙ్మయమే చోటు చేసుకుంటుంది. వేదాలు కేవలం వినికిడితో నేర్పబడేవి. కావున “శ్రుతులు”గా పేరుకెక్కాయి. ఆదికవియైన వాల్మీకి క్రౌంచ మిధునంలో ఒక పక్షిని వేటగాడు బాణంతో కొట్టి చంపగానే ఆగ్రహా వేశాలతో అప్రయత్నంగా పలికిన “మానిషాదం” కూడా గేయ లక్షణంతో కూడుకొన్నదే. వాల్మీకి రామాయణ రచన పూర్తిచేసి కుశలవులకు ఉపదేశించే సందర్భంలో “***పాఠ్యే గేయేచ మధురం - ప్రమాణైస్త్రిభిరన్వితమ్, జాతిభిస్సప్తభిర్బద్ధం – తంత్రీ లయ సమన్వి తమ్ కావ్యమే తదగాయతామ్***” అన్నట్లు రామాయణంలో ఉన్నది. అంటే రామాయణం గానయోగ్యమని తెలుస్తున్నది. భారత, భాగ వతాల్లోని భగవద్గీత, భ్రమర గీతాదులు కూడా గానయోగ్యతను పేరులోనే చాటుతున్నాయి. వాల్మీకి రామాయణంలో "***తంత్రీ లయ సమన్వితమ్***" అనే మాటను అనేక సందర్భాలలో వాడాడు. ఆంగ్లపదమైన 'Lyre' అనే మాటకు ఇది చక్కగా సరిపోతుంది. 'Lyre' అను U ఆకారపు వాయిద్యం మీద పాడుకోవడానికి వీలైన దానినే 'Lyric' అంటారని నిఘంటువు వివరిస్తోంది. అంటే 'Lyre' అనే జంత్ర వాద్య సహకారంతో పాడే రచనలను 'Lyrics ' అంటారు. మన

రామాయణ కావ్యంతో పోల్చదగిన ***ఇలియడ్*** మరియు ***ఒడిస్సీ*** అనే రెండు మహాకావ్యాలను రచించిన గ్రీకు మహాకవి హోమర్ కూడా ప్రభువుల ఆస్థానాలలో "లైర్" అనే వాద్యసహాయంతో కావ్యాలను పాడి వినిపించేవారని ప్రతీతి. సుప్రసిద్ధ విమర్శకుడు సి.ఎమ్. బౌరా "Primitive Song" అనే గ్రంథం లో ప్రాచీన శిలాయుగం నాటి ఆదిమానవులు, ఆటవికులు పాడుకున్న పాటలెలా ఉండేవో శాస్త్రీయమైన సమ్యక్ దృష్టితో చక్కని ప్రతిపాదనలు చేయడమే కాకుండా క్రీ.పూ.2350 ప్రాంతం లో పెపి (Pepi-I) ప్రభువు సైనికులు ఈజిప్టుదేశగీతాన్ని పాడుకున్నారని, అదే అతి ప్రాచీన ఈజిప్టు దేశభాషాగీతమని జె.బి.ప్రిచార్డ్ 'Ancient near Eastern Texts' అనే గ్రంథంలో రాసినట్టుగా తెలిపారు. కాబట్టి భాష ఎంత ప్రాచీనమైనదో గేయం కూడా అంత ప్రాచీనమైనదేనని చెప్పవచ్చు.

**భావగీతం:** అన్నమాచార్య గేయరచనలను సంకీర్తనలని, క్షేత్రయ్య గేయాలను పదాలని, త్యాగయ్య గేయాలను కృతులని, రామదాసు రచనలను కీర్తనలని పరిమితార్థంతో విమర్శకులు వాడుతున్నా, పదాలన్నింటినీ సమానార్థకాలుగావ్యవహరించిన సందర్భాలూ ఉన్నా యి. కాబట్టి గేయం – గీతం. పదం – పాట అనే మాటలను సామాన్యార్థంలో సమానార్థకాలు గానే వాడుతున్నారు. పదం గీతానికి పర్యాయపంగా వాడినట్లు పైన పేర్కొనడం జరిగింది. అయితే భావగీతం అన్న పదం ఎప్పటినుంచి వాడుకలోకి వచ్చిందో పరిశీలిద్దాం.

రాయప్రోలు వారి కావ్యంలో 'భావపదం' 'భావగీతం' తొలిసారిగా కనిపించాయి. తరవాత విశ్వనాథ గిరికుమారుని ప్రేమగీతాలలో '***ఈ ప్రణయ భావగీతములివియ***' అని కృష్ణశాస్త్రిగారి 'ఊర్వశి' లో 'అపూర్వ మధుర రక్తి స్ఫురియించుగాని అర్థం గాని భావ గీతమ్ములివి' అని 'భావగీతం' పదప్రయోగం జరిగింది. భావకవిత్వమనే పదాన్ని గాడిచర్ల హరిసర్వోత్తమరావు ఆంధ్రపత్రిక సహాయ సంపాదకులుగా ఉన్నప్పుడు సృష్టించారని డా. గిడుగు సీతాపతి గారు తమ History of Telugu Literature(Part II) లో రాశారు. గాడిచర్లవారు ఈ పదాన్ని మాటి మాటికి ఆంధ్రపత్రికలో ప్రయోగింపగా ఇది నాటి కాలంలో నవ్యకవిత్వానికి పర్యాయపదంగా రూఢికెక్కింది. భావకవిత్వాన్ని నిర్వచించిన వారిలో పంచాగ్నుల, విశ్వనాథ గణనీయులు. 'కవి ఒక అవిస్పష్ట . వాంఛాంకురము ఒక అంతర్నిగూఢ తాపం, ఒక చిన్న కావ్యములో ఊదబడినచో అది భావకవిత్వమని" విశ్వనాథవారన్నారు. ఇది ఆంగ్లవిమర్శకుల 'Lyrical Poetry ' కి సమమైన నిర్వచనంగా ఉంది. "The lyric has the function of revealing, interms of pure art, the secrets of inner life, its hopes its fantastic joys, its sorrows, its delirium" కాబట్టి పాడుకోవడానికి వీలైన భావ - రాగ ప్రధానమైన రచననే భావగీతమని పేర్కొనాలి. సాధారణంగా భావము లేనిదే ఏ రచనా సాగదు. ఒక వేళ సాగినా ఏ భావమూ ప్రకటించలేనిది అసలు రచననే కాదు.

ఇంతవరకు పదం - గీతం స్వరూపం పరిశీలితమైంది. ఇక గీతానికి - జానపద గీతానికి గల సంబంధబాంధవ్యాలను పరిశీలిద్దాం.

**భావగీతం – జానపదగీతం :** సర్వసామాన్యంగా సాహిత్యం గ్రంథాల మూలంగా ప్రచారం పొందితే, జానపద సాహిత్యం మౌఖికంగానే ప్రచారాన్ని పొందుతుంది. ఇటీవల రేడియో, దూరదర్శన్, క్యాసెట్ల ద్వారా విస్తృత ప్రచారాన్ని జానపదసాహిత్యం పొందగలుగుతోంది. జానపద గేయ సంగీతరీతుల్ని కూలంకషంగా పరిశోధించి గాన కచేరీలు గావించిన వింజమూరి సీత - అనసూయలు జానపద గేయ సాహిత్య ప్రచార వ్యాప్తికై విశేషకృషి సలిపారు. వాఙ్మయంలో జానపదగేయ వాఙ్మయ స్థానమేదో ఇదమిత్థమని శాస్త్రీయదృక్పథంతో తేల్చి చెప్ప గలిగిన రచయిత శ్రీహరి ఆదిశేషువు. ఈయన తెలుగు భాషా సమితి మద్రాస్ వారు 1952-53 లో నిర్వహించిన ఉత్తమగ్రంథ రచనల పోటీలో 'జానపదగేయ వాఙ్మయ పరిచరం' అనే గ్రంథరచనకుగాను బహుమతి నందుకొన్నారు.

సాహిత్య దృష్టితోనే కాకుండా, సంగీతశాస్త్ర దృష్ట్యా కూడా జానపదవాఙ్మయం, ముఖ్యంగా గేయవాఙ్మయ పరిశీలనార్హమవుతోంది. క్రూరజంతువులను చూసి భయవిహ్వాలుడవడం చేతనో, లేక కుందేలు చేజిక్కినపుడు ఉత్సాహంచేతనో, ఆదిమానవుడు మైమరచి వేసిన కేకల్లోనే ఉదాత్తానుదాత్తస్వరిత ధ్వనులు త్పన్నమవుతాయి. కోయిల కూతకు 'కూ' యని మారుకూసే ఉత్సాహవంతుడైన బాలుని నోట పంచమస్వరం ఉత్పన్నమైందనడం సత్యదూరం కాబోదు. "సహజంగా సృష్టిలో వినిపించిన

మధుర స్వరాలను అనుసరించి మానవులాలపించిన ఆలాపన లతో గేయం ఉత్పన్నమైందనీ, అది అపరిష్కృతమై ప్రజలతో పాటే పెరిగి వారి నిత్య జీవితంతో పెనవేసుకొని వృద్ధి అందిందని విజ్ఞులు భావిస్తున్నారు. అంటే జానపదగేయాల్లో, ప్రజలు పాడే పాటల్లో ఆ దేశసంస్కృతి నిబిడీకృతమై ఉంటుంది. ప్రతిజాతి కవితాసంపద కు జానపద కవిత మూలకందం. జానపద గీతం శిష్ట భావగీతా నికి మౌలికస్వరూపం. *'చందమామ రావే జాబిల్లి రావే'*, '*కస్తూరి రంగ రంగా, మాయన్న కావేటిరంగ రంగా*', మొదలైన బాలల గేయాలను *'మల్లెపూలా తెప్పగట్టి, తెప్పమీదా తేలిపోదాం గదరా చల్ మోహనరంగా' 'ఆకులు వోకలియ్యకురా, నా నోరంత ఎర్రగ జెయ్యకురా!'* మొదలైన శృంగార పదాల్ని - *'ఏటికేతం బెట్టి - ఎయిపుట్లు పండించి ఎన్నడూ మెతుకెరుగనన్నా*' మొదలైన కన్నీటి పాటల్ని జానపదగీతాలుగా చూపించవచ్చు.

జానపదగీత ముఖ్యలక్షణాలివి - 1. అజ్ఞాత కర్తృత్వం లేక సామూహిక కర్తృత్వం. 2. రచనా కాలం తెలియకపోవటం. 3. మౌఖిక ప్రచారం. 4. గేయత్వం. 5. ఆశురచనం. 6. జనసామాన్య పరిచితవస్తువు. ఇందుకు భిన్నంగా ఏకకర్తృత్వంగా, గ్రాంధిక లేక వ్యావహారిక భాషలో మాత్రాచ్ఛందస్సును పాటిస్తూ, రచనా కాలాన్ని తెలియపరుస్తూ, ఆలోచించి శబ్దార్థాలను కూర్చుతూ సాగెంచే గేయ సాహితీ ప్రక్రియ భావగీతం.

ఉదాహరణకు బసవరాజు అప్పా రావుగారి -

"*కొల్లయి జుట్టితేనేమి - మా గాంధి*
*కోమటై పుట్టితేనేమి* "

దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి -

*'ఆకులో ఆకునై - పూవులో పూవునై*
*ఈ అడవి దాగిపోనా? ఎట్లయినా - ఇచటనే ఆగిపోనా?*

**అడివి బాపిరాజుగారి**

*'లేపాక్షి బసవయ్య! లేచిరావయ్య'*

మొదలగునవెన్నో భావగీతాలుగా నిరూపించవచ్చు. ఇలా భావ గీతం-జానపదగీతం మధ్యగల వ్యత్యాసాన్ని వివరంగా చూపించ వచ్చు. ఇక భావగీతానికి 'లలిత గీతం' అనే పేరు ఎలా వచ్చిందో పరిశీలించాల్సి ఉంది.

**భావగీతం - లలితగీతం :** క్షేత్రయ్య పదాలు, త్యాగరాజు కృతులు రాగనిర్దేశంతో సాగే రచనలు, త్యాగరాజస్వామి రచించిన *'ఎందరో మహా నుభావులు - అందరికీ వందనాలు'* అనే కృతిని ఏ రాగంలో పాడుకోవడానికి నిర్దేశించారో అదే శ్రీరాగంలో పాడుకోవాలి తప్ప వేరే రాగంలో పాడటానికి వీలు లేదు. ఒక వేళపాడే ప్రయత్నం చేసినా ఎవరూ ఒప్పుకోరు. ఎందుకంటే ఇది శాస్త్రీయ సంగీత బద్ధమైంది. అంటే త్యాగ రాజు కృతులన్నీ సంగీత ప్రధానమైన శాస్త్రీయగీతాలనదగినవి. కాబట్టి ఇవి లలితగీతాల కోవలోకి రావు.

అలా శాస్త్రీయ సంగీతంలో కాకుండా సులువుగా కేవలం శ్రుతి - లయ బద్ధంగా లలిత సంగీతంలో పాడుకోగల గీతాలను లలిత గీతాలనవచ్చును. ఒక లలిత గీతాన్ని ఒక్కో గాయకుడు ఒక్కో రాగంలో పాడుకునే సౌలభ్యం ఉంది. ఏ భావగీతాన్ని అయినా రాగయుక్తంగా లలిత సంగీతంలో పాడుకోవచ్చు. కాబట్టి దానిని లలితగీతంగా పేర్కొనవచ్చు. పదలాలిత్యం, స్వరలాలిత్యం కలిగి ఉండటం చేత కూడా లలితగీతమని సంభావించవచ్చు! సరళమైన బాణీలతో తక్కువ వాయిద్యాలతో సులువుగా పాడుకోవడానికి వీలయ్యేది ఆధునిక సంగీతమని, అదే లలిత సంగీతమని ముందే ప్రస్తావించడమైంది. Light Music అనే ఆంగ్లపదం కూడా దానినే ధృవీకరిస్తోందిలా-

"Light term applied to music supposedly not requiring the listeners' full concentration; light orchestra, providing orchestra this. So also light opera, imprecise non-technical term sometimes used by laymen in opposition to grand opera (also imprecise) and not




Edison/Plainsboro, NJ

**Learn car Driving**
**By Certified & Professional Instructor**
☎ CALL (732) 429-2323 teachmedriving@gmail.com
**Free Pickup and Drop off**

clearly distinguishable from operetta." (Operatta)

లలితగీతమనే పదం లలితసంగీతం ద్వారాను, లలితసంగీతం అనే పదం ఆకాశవాణి ద్వారా వ్యాప్తిలోకి వచ్చాయి. 1942 లో ఆకాశవాణి మద్రాస్ కేంద్రం నుంచి 'గీతావళి ' పేరుతో మొదట లలితగీతాల ప్రసారం ప్రారంభమైంది. 1950 తర్వాత 'గీతావళి' కి హిందీలోని ' సుగమ్ సంగీత్ ' ప్రభావంవల్ల 'లలిత సంగీతం' పేరు స్థిరపడింది. మద్రాస్ కేంద్రంలో లలితసంగీత కార్యనిర్వాహకునిగా పని చేసిన బాలాంత్రపు రజనీకాంతరావు నాటి ప్రసిద్ధ కవుల భావ గీతికలను స్వరకల్పన చేసి గీతావళి కార్యక్రమంలో ప్రసారం చేసేవారు. టంగుటూరి సూర్యకుమారి, ***'మామిడి చెట్టును అల్లుకున్నదీ మాధవీలతొక్కటీ,ఒంటిగా నుయ్యాలలూగితివా? నాముద్దు కృష్ణా'*** మొదలైన గీతాలను, బందా కనకలింగేశ్వరరావు ***'గుత్తొంకాయ కూరోయ్ బావా', పన్నెండేళ్ళ చిన్నాడే - పాట కొల్ల గొన్నాడే'*** మొదలైన గీతాలను పాడి బసవరాజు గీతాలకు గ్రామఫోన్ రికార్డుల ద్వారా విశేష ప్రచారాన్ని కల్పించారు.

దేవులపల్లి దృష్ణశాస్త్రి గీతాలనేకం లలితగీతాలుగా ప్రసారమైనవే". కాని "సుగమ్ సంగీత్" కంటే ముందే 'లలిత సంగీతం' అదే పేరుతో ఆకాశవాణిలో ప్రవేశించినట్లు ఇటీవల శ్రీ బాలంత్రపు రజనీకాంతరావు నాతో చె ప్పారు. "తెలుగు 'లలితసంగీతం' ద్రావిడ భాషా కుటుంబంలోని ఇతర భాషల్లో అంటే కన్నడంలో 'భావగీతె(భావగీతాలు) అను పేరుతో, తమిళంలో 'మెల్లిశై' ('మెల్ ఇశై'అంటే మృదువైన సంగీ తమని తమిళార్థం) అనే పేరుతో, మళయాళం లో 'లలితగానంగళ్' (లలితగానాలు) అనే పేరుతో, కర్ణాటక,తమిళనాడు,కేరళ రాష్ట్రా లలో ప్రసారం అవుతోంది" అని నా పరిశోధనలో తేలింది.

(మిగతా వచ్చే సంచికలో)

## నేను వెలిగించిన దీపం ?

డా. శ్రీ చింతపల్లి గిరిజా శంకర్

రోజూలాగే ఆరోజు హాస్పటల్ కి వెళ్ళాను. ముప్ఫై యేళ్ళుగా ఇదేవుద్యోగం చేస్తున్నా నేనెప్పుడూ విసుగు చెందలేదు. దానికి ముఖ్యకారణం, నేను పనిచేసేది మెడికల్ కాలేజి హాస్పటల్. అంటే నాకు పేషంట్ కేరే కాకుండా యూనివర్సిటీ నించి మెడికల్ స్టూడెంట్స్, రెసిడెంట్స్, ఫెలోస్ వుంటారు నా దగ్గర పాఠాలు నేర్చుకోవడానికి. ఆ మెడికల్ యూనివర్సిటీ లో నేనొకానొక ప్రొఫెసర్ ని. పేషంట్ కేర్ సరేసరి. అది అందరూ చేస్తారు. కానీ టీచింగ్ అన్నది ఒక కళ. అది అందరూ చెయ్యలేరు. అందుకనేకదా ఇన్నాళ్ళు కష్టపడి, పై చదువులు గ్రాడుయేట్ ట్రెయినింగ్ చేసి, పెద్ద డిగ్రీలు సంపాదించి యూనివర్సిటీ హాస్పటల్లో పనిచేయడం. ఇక్కడ నాకిష్టమైన పని టీచింగ్. అది నన్ను యంగ్ గా షార్ప్ గా ఉంచుతుందని నాకు నమ్మకం. నా స్టూడెంట్లు, (వాళ్ళ యంగ్ బ్లడ్ నావెంట తిరుగుతూ) నేను అడపా దడపా రాల్చే విజ్ఞానగుళికలు (pearls of wisdom) అందుకొని, సంతోషపడి, మంచి డాక్టర్లై పురోగమిస్తుంటారు. భర్తృహరి చెప్పినట్టు విద్యాదానాన్ని మించిన దానం లేదు. "పూర్తిగనిచ్చినన్ పెరుగు; పోదు యుగాంతపువేళనైన" సంవత్సరం పొడుగూనా ఒక్కో బాచ్ కి పాఠాలు చెప్పి వాళ్ళ పురోభివృద్ధికి సహాయపడుతున్నందుకు నాకు చాలా జాబ్ శాటిస్ఫాక్షన్ (job satisfaction) ఉంటుంది. ముఖ్యంగా సంవత్సరం చివరికి వాళ్ళు ఫేర్వెల్ పార్టీలూ అవీ చేసుకొని, పార్టీకి మమ్మల్ని (గురువుల్ని) పిలిచి "గురుదక్షిణగా అభివందనాలు"(felicitations) చేస్తున్నప్పుడు నా కళ్ళు చాలాసార్లు చెమర్చాయి.ఈ ముప్ఫై యేళ్ళలో ఐదారుసార్లు నాకు బెస్ట్ టీచర్ అవార్డ్ గూడా ఇచ్చారు. మా స్టూడెంట్లు, వాళ్ళ ట్రెయినింగ్ అయిపోయాక వేరే వూళ్ళల్లో ప్రాక్టీస్ పెట్టుకుంటూ గూడా అడపాతడపా నాకు ఫోన్ చేసి సలహాలు అడగడం తరుచూ జరుగుతుంటుంది. ఆ సమయాల్లో నాకు చాలా తృప్తి, గర్వం కలుగుతాయి. ఒకసారి, నాదగ్గర చదువుకున్న కుఱ్ఱాడొకడు, ఇండియానించి వచ్చి, మాయింటికి వచ్చి, తనకి నేను చెప్పిన పాఠాలవల్లే తను న్యూరో సర్జన్ అయ్యాననీ, నా క్లాస్ లో రాసుకున్న నోట్స్ (30 యేళ్ళ తరవాత) ఇంకా తనదగ్గర భద్రంగా వున్నాయని మా ఆవిడముందు నన్ను పొగుడుతుంటే, నా సంతోషానికి పట్ట పగ్గాల్లేవు. ఇంకొకసారి, వేరే వూళ్ళో ఏదో


KRISHNA TOURS & TRAVELS
Latest Models for Comfort & Convenience
Manish Parikh
908-420-1784
www.manishtaxiandlimo.com
Safe and courteous drivers with over 10 years experience
All major credit cards accepted
Airport Services to JFK, Newark, Laguardia Philadelphia and other airports
Casino Trips to Atlantic City, NJ, Foxwoods and Mohegans, CT
US and Canada sight seeing Tour Packages (includes Washington D.C., Hershey Park, PA. New York City, Niagara Falls etc)
Weddings, Sweet 16, Social and Bachelor Parties group transportation.
www.manishtaxiandlimo.com
manish@manishtaxiandlimo.com
NEWARK AIRPORT USE EXITS 14 or 13A
Lincoln Tunnel
EXIT 170A
NORTH
Washington
Niagara-on-the-Lake 9
Niagara Falls 18
Fort Erie 46
KRISHNA TOURS & TRAVELS
Latest Models for Comfort & Convenience
Manish Parikh
908-420-1784
ALL AIRPORTS AND CASINO TRIPS
SIGHT SEEING TOUR PACKAGE
FOR NEW YORK, WASHINGTON D.C.
NIAGARA FALLS
AND MANY OTHER DESTINATIONS
NEW YORK NIGHT LIFE
SWEET 16 & GIRLS/LADIES NIGHT OUT
SOCIAL & BACHELOR PARTIES
www.manishtaxiandlimo.com
manish@manishtaxiandlimo.com
Safe and courteous drivers with over 10 years experience

కాన్-ఫరెన్స్ కి వెళితే అక్కడ అకస్మాత్తుగా ఒక వ్యక్తి వచ్చి,"డాక్టర్ గిరిజా శంకర్, నేను మీకు గుర్తున్నానా?" అని అడిగాడు. నేను గుర్తుపట్టలేదు. తనపేరు అదీ చెప్పి, తను నా దగ్గిర పనిజేశాడనీ, తను నాకు చాలా ఋణపడివున్నాడనీ చెప్పాడు. చాలా సంతోషమేసింది. మరోమాటు, ఒకమ్మాయి ఇంకో డిపార్ట్ మెంట్ లో హెడ్ ఆఫ్ ది డిపార్ట్ మెంట్ పదవికి ఇంటెర్వ్యూకి వచ్చి నన్ను కావలించుకొని ఎంతో ఆప్యాయంగా మాట్లాడింది. అందరికీ చెప్పింది, నేనెంత మంచి టీచర్నో. ఆమె యిప్పుడు నాకన్నా పెద్ద వుద్యోగానికి వచ్చింది. గురువునుమించిన శిష్యులంటే వీళ్ళే.

మధురాంతకం రాజారాం గారు చాలా కాలం కిందట ఒక కథ రాశారు, "తాను వెలిగించిన దీపాలు" అని. అది నా ఆల్ టైం ఫేవరెట్ స్టోరీ. టూకీగా ఇదీ కథ...ఒక బీద తెలుగు పంతులుకి ఇద్దరు కుమార్తెలుంటారు. ఉన్న పొలం, పుట్రా పెట్టి పెద్ద పిల్ల పెళ్ళి చెశాడు. రెండోపిల్ల బి.ఏ. అయిపోయింది. బి.ఇడి చేసి టీచరవుతానని ఆమె కోరిక. బతకలేక బడిపంతులెందుకు, అందునా ఆడపిల్ల ఎలాగూ పెళ్ళిచేసుకొని కాపరానికి పోవాలిగదా అని ఆయన వద్దని సంబంధాలు చూస్తుంటాడు. ఆ సందర్భంగా ఒకానొక వూరు వెళ్తాడు, "వరసెలెక్షణార్థం." వెనక్కొస్తూ, ట్రెయిన్ స్టేషన్లో ఒంటరిగా బండికోసం ఎదురుచూస్తూంటాడు. ఆ బండి ఆ రోజు చాలా లేటు. చీకటిపడుతుంటుంది. ఆయనెక్కడా బయట తినడు. జేబులో పెద్దగా డబ్బుల్లేవు. బండి రావాలి, తన వూరు వెళ్ళాలి. అక్కడే ఒక బెంచ్ మీద కూచుంటాడు. ఎవ్వరూ లేరు స్టేషన్ లో తనుదప్ప. వెనకనించొక గొంతు వినబడుతుంది, "ఎవరండీ? ఏంకావాలి?" తీరా తనమొహంచూపించగానే, ఆ వ్యక్తి "మేష్టారూ!" అని కాళ్ళకి దణ్ణం పెట్టి, తను ఆయన విద్యార్థిననీ, చాలా ఋణపడివున్నాడనీ,ఇప్పుడు ఆ స్టేషన్ మాస్టర్ననీ చెప్పుకొని "మాష్టారూ! మీరు మాయింటికి రాకుండా వెళ్ళనీయను" అని, తీసుకెళ్ళి, భార్యచేత మర్యాదచేయించి, భోజనం పెట్టి, గురుదక్షిణగా కొంత డబ్బు యిచ్చి, రైలు టికెట్ కొని మర్నాడు ఇంటికి పంపిస్తాడు. పంతులుగారు ఇంటికి వెళ్ళగానే, అమ్మాయిని పిలిచి, "అమ్మాయ్! నువ్వు వెంఠనే బి.ఇడి కి అప్లికేషన్ పెట్టు" అంటాడు. అదే తాను వెలిగించిన దీపం. నేనుగూడా అప్పుడప్పుడు అట్లా ఫీలవుతుంటాను, నా శిష్యులు నాకు సత్కారం చేసినప్పుడూ, నన్ను తలచుకొన్నప్పుడూ.

ఆ రోజు నేనొక పేషంట్ తో మాట్లాడుతున్నాను. ఆ పేషంట్ పెద్దవాడు, చాలా బాధలున్నాయి. ఆయనకి ఓ ఎనభయ్ ఏళ్ళుంటాయ్. అరగంటగా మెడికల్ చరిత్ర, స్వీయచరిత్ర సేకరిస్తున్నాను. ఇంకొక అరగంట పట్టేట్టుంది ఆ వాలకం చూస్తే. ఇంతలోకీ నా బీపర్ మోగింది, "డాక్టర్ గిరిజా శంకర్! నేను డాక్టర్ సుశీలని. మీ ఆఫీసు లో ఉన్నాను. మిమ్మల్ని చూసి చాలా కాలమైందని చూట్టానికి వచ్చాను. మీరు ఎక్కడవున్నా త్వరగా మీ ఆఫీసుకి వచ్చి నన్ను కలుసుకోండి" సుశీలని గుర్తు చేసుకున్నాను. రెండేళ్ళకింద నా దగ్గర పంజేసింది. చాలా తెలివి గల పిల్ల, చలాకీగా వుండేది. పని పూర్తిచేసుకొని ఆఫీసుకు వెళ్దాములే అని మళ్ళీ ఆ పెద్దాయనతో మాట్లాట్టం మొదలెట్టాను. అయిదు నిమిషాల తరవాత మళ్ళీ బీపర్ మోగింది, "ఇంకా మీకోసం వెయిట్ చేస్తున్నాను. ఐదు నిమిషాలే వుంటాను" పని మధ్యలో ఎలాగా అని దాన్ని గూడా పెడచెవిని పెట్టాను ( ఇవి పాతరోజుల బీపర్లు. వాకీ టాకీ కాదు ఊరికే సందేశం వినబడుతుందంతే. ఈ బీపర్లతో చావేంటంటే, బాత్ రూం లో వున్నామనుకోండి, ఇట్లాంటి సందేశం వస్తే మన బాత్ రూం విజిట్ రహస్యంగా వుండదు) ఐదు నిమిషాల తరవాత మళ్ళీ, "నేను వెళ్ళిపోతున్నాను. మూడు నిమిషాల్లో మీరు రాకపోతే, ఇక మీకూ నాకూ తెగతెంపులే. ఇంతే సంగతులు" అని వచ్చింది సందేశం అందరికీ వినబడేట్టు.

వెంటనే ఆ ముసలి పేషంట్ గబుక్కున లేచి నిల్చొని, "డాక్టరుగారూ! వెళ్ళండి. ముందు మీ సంసారం నిలబెట్టుకోండి. నేనెక్కడికి పోతానూ. నేనిక్కడే వుంటాను కదా! తరవాత వద్దురుగాని. నాకేం తొందరలేదు." అని నన్ను వెంటబడి అక్కణ్ణించి తరిమేసినంత పనిచెశాడు.

ఈ భాగోతమేమిటొ తెలియక తికమక పడుతూ, హుటాహుటిని ఆఫీసుకి వచ్చి చూద్దును కదా ...అక్కడ సుశీలా ఇంకా ముగ్గురు డాక్టర్లూ పగలబడి నవ్వుతున్నారు.

ఆరోజు **ఏప్రిల్ ఒకటొ తారీకు.** ఏప్రిల్ ఫూల్స్ డే !

# SUBRAHMANYAM GANTI

## M.D., F.A.A.P

*Kind and gentle care for your child*

**Board Certified in Pediatrics**

Limited to infants, children and adolescents

***906 Oak Tree Road***
***Suite E***
***South Plainfield, NJ 07080***
(908) 822-1181

*OPEN – Monday to Saturday*
*Weekends & Evenings Available*

*By Appointment Only*
*Most Insurances Accepted*

*Affiliated to JFK, St. Peters & Robert Wood Johnson Hospitals*

# యప్పి పప్పి

రాధిక నోరి

(గత సంచిక తరువాయి) తను పుట్టి పెరిగిన కోనసీమలోని తమ ఊరు తప్ప ఇంకోచోటికి తన జన్మలో ఎప్పుడూ వెళ్ళి ఎరుగని సీత ఒక్కసారి అమాంతంగా అమెరికాకు సప్త సముద్రాలు ఎగురుకుంటూ వెళ్లటం కలా, నిజమా అని అనుమానపడుతోంది మాటిమాటికీ. అమెరికా గురించి సినిమాల్లో చూసింది, పుస్తకాల్లో చదివింది, కానీ ఇదే మొదటిసారి ఇక్కడకు రావటం. సూర్యం వుండేది టెక్సస్ లో మెక్సికన్ బోర్డర్ కి దగ్గరలో వున్న ఒక సుమారైన సైజులో వున్న వూరు. మరీ పెద్ద సిటీలలో వుండే తలనెప్పులు, మరీ చిన్న పల్లెటూర్లలో వుండే ఇన్ కన్వీనియన్స్ లు ఏవీ లేకుండా చాలా హాయిగా వుంది ఆ వూళ్ళో. పది ఎకరాల భూమిలో ఇంచుమించు ఒక ఎకరన్నర స్థలంలో ఒక పక్కగా పెద్ద ఇల్లు, ఇంటిముందు, వెనక చక్కటి మెత్తని లాను, సీతకు తెలీని ఏవేవో మొక్కలు, కొన్ని పెద్దగా, కొన్ని చిన్నగా రకరకాల సైజుల్లో క్రమబద్ధంగా నాటబడి వున్నాయి. ఇంత ఆరోగ్యంగా, దట్టంగా నవనవలాడుతూ, పచ్చగావున్న ఈ చెట్లకి ఒక్క పూవూ, కాయా ఏదీ లేదేమిటీ అని సీత చాలా ఆశ్చర్యపోయింది. ఇంట్లో పనికోసం సూర్యం ఎవరినో కుదిర్చాడు. ఎవరో ఇద్దరు ఆడవాళ్ళు, తల్లీ కూతుళ్ళు కాబోలు, రోజు ఇంటికి వచ్చి ఇల్లంతా శుభ్రపరిచి వెళ్తారు. బయట మొక్కలు, లాను పనులు చూడటానికి ఇంకెవరో వున్నారు. కానీ వీళ్ళందరూ మాట్లాడే స్పానిష్ భాష సీతకి రాదు. సీత మాట్లాడే తెలుగు వాళ్లకి రాదు. అమెరికాలో పనివాళ్ళు వుండరని, మన పని మనమే చేసుకోవాలని విన్నది తను. అయినా తనకోసం సూర్యం కష్టపడి వీళ్ళందర్నీ కుదిర్చాడు అనుకుంది మనసులో. వీళ్ళ ఇంటిముందు, వెనక మాత్రమే కాకుండా ఇంకో నాలుగైదు ఎకరాలు బాగా శుభ్రపరచి చక్కగా ఒక పద్ధతి ప్రకారం చెట్లు, లాను వేసి బాగా మైన్టైన్ చేస్తున్నారు. అక్కడ ఏవో బిల్డింగ్స్ వుండటమే కాకుండా ఏదో మనుషుల అలజడిని కూడా సీత చాలా సార్లు గమనించింది. కానీ ఎప్పుడూ సూర్యంని వివరాలు అడగలేదు. మిగిలిన ప్రదేశం అంతా మాత్రం దట్టమైన చెట్లతో, గుబురైన పొదలతో ఒక అడవి లాగా వుంది. ఏమన్నా పురుగులు, పాములు వుంటాయి, అటు వైపు వెళ్ళకు అని సూర్యం చెప్పినప్పటి నుండీ సీత అటువైపు చూడటం కూడా మానేసింది. అమ్మో, ఇక్కడ పాములు కూడా వుంటాయా, అసలే నాకు జంతువులంటే భయం అనుకుంది మనసులో బెదురుగా. సూర్యం ఏదో బిజినెస్ చేస్తాడని, అది చాలా బాగా నడుస్తోందని, దాంట్లో బాగా డబ్బు ఆర్జించాడని సీతకు తెలుసు. కానీ అది ఏం బిజినెస్సో ఏమిటో వివరాలేమీ ఆమెకు తెలియవు. ఒకటి రెండు సార్లు అడిగితే "తెలుసుకున్న తర్వాత ఇది నాకు నచ్చలేదు అని నువ్వంటే ఇంకొకటి మొదలెట్టడానికి సిద్ధంగా వున్నప్పుడు చెప్తాను" అన్నాడు సూర్యం. ఇంతలో ఎవరో రావడంతో ఇంక ఆ సంభాషణ అంతటితో ఆగిపోయింది. కానీ మనసులో అదేమిటో తెలుసుకోవాలని సీతకి చాలా కుతూహలంగా వుంది. వాళ్ళ ఇంటి ఆవరణలో ఇంటికి దూరంగా వున్న ఇంకో పెద్ద బిల్డింగ్ లో ఈ బిజినెస్ నడుస్తోందని సీతకి తెలుసు. ఎందుకంటే సూర్యం రోజూ అక్కడికే వెళ్తాడు. దగ్గరే కాబట్టి తరుచుగా ఇంటికి వచ్చేసి ఎక్కువ కాలం ఇంట్లోనే గడుపుతాడు. భార్యాభర్తలిద్దరూ తరుచుగా పార్టీలకీ, సినిమాలకీ, షికార్లకీ ఎప్పుడూ వెళ్తూనే వుంటారు. అన్ని పనులూ చేయడానికి మనుషులని పెట్టేసాను, ఒక కంట

**With Compliments from:**

Cosmic
Stone & Tile Distributors

475 Jersey Avenue, New Brunswick, NJ 08901
Tel: (732) 937 5400 Fax: (732) 937 6969 www.cosmicstone.com

**Wholesale distributors of:**

***Slabs & Tiles of granite, marble, onyx, crystal glass & engineered stone &***
***Tiles of polished or glazed porcelain, ceramic & concrete***



# *Would you like to straighten your smile?*

## 5 Reasons why braces at our orthodontic practice is right for you

★ ***Ask Friends and Neighbors who they use or who they've heard is the best.***
We've earned our reputation in the community with over 25 years of more than satisfied parents and patients. We're confident that when you ask... our name will be the one they mention.

★ ***The Atmosphere is one that your child likes and you like.***
Ours is a friendly, family atmosphere (Check us out...Anytime)

★ ***The Doctor always communicates with the patient and parent.***
You always receive clear, consistent and understandable communication ... Every Visit!

★ ***Your needs are considered when scheduling and rescheduling appointments.***
We're open 5 days a week, and we have early AM (7am) and evening hours (until 9:00 p.m.) available weekly to accommodate your child's after school activities and/or your hectic schedule.

★ ***You receive assistance with insurance and payment plans.***
We offer in-house interest free budget plans and we can charge your credit card, debit card or flex card monthly for your convenience. We also participate with Care Credit.

We Are In-Network providers with: GUARDIAN, UNITED CONCORDIA, Horizon, MetLife, Aetna, CIGNA
**and many more**

Sterritt, D'Avanzo, Vives
RARITAN VALLEY
Orthodontics

Somerville/Bridgewater
Branchburg
901 U.S. Hwy 202
Raritan, NJ 08869
908-231-1860
**www.fivestarorthodontics.com**

# $500 off Orthodontic Treatment

Must present this ad at consultation. Not valid with any other offer or prior services.
offer expires July 31, 2011

అన్నీ సరిగ్గా జరుగుతున్నాయా లేదా అని చూడటం, ఏమన్నా సమస్యలొస్తే పరిష్కరించి చక్కబరచటమే నేను చేయాల్సిన పని అని అతను ఎప్పుడూ అంటూ వుంటాడు. ఇంట్లో స్టడీ రూంలో కూర్చుని ఎప్పుడూ ఫోన్ లో ఎవరితోనో మాట్లాడుతూనే వుంటాడు. “నీతో ఎక్కువ సమయం గడపటానికి అనువుగా వుంటుందని ఇలా ఇంట్లోంచి బిజినెస్ వ్యవహారాలు చూసుకునేటట్లు ఏర్పాటు చేసుకున్నాను” అన్నాడు సీతతో, ఇదంతా నీకోసమే అన్నట్లుగా. ఇంట్లో పనులన్నీ చకచకా ముగించుకున్న తర్వాత సీతకి ఏమి తోచేది కాదు. సూర్యం బిజినెస్ గురించి తెలుసుకోవాలని, వీలయితే తను కూడా అతనికి తన చేతనైనంత సహాయం చేయాలని వుంది ఆమెకి. ఈ సంగతి అతనికి చెప్పటానికి తగిన సమయం కోసం ఎదురుచూస్తోంది. ఇంతలో ఒక అనుకోని విషయం జరిగింది. అక్కడ చలికి తట్టుకోలేక బాగా జలుబు చేసి ఒళ్ళు నెప్పులు, జ్వరం వస్తే ముందురోజు రాత్రి మందు వేసుకుని ఆదమరచి నిద్రపోయి బాగా ఆలస్యంగా నిద్ర లేచింది ఆవాళ సీత. సూర్యం బిజినెస్ లో చాలా వూపిరాడని పని వుందని పెందరాడే లేచి వెళ్ళిపోయాడు. బాల్కనీలోనికి వచ్చి చూస్తే చాలా దూరంగా తమ ఆవరణలో అవతలివైపుగా వున్న బిల్డింగ్ దగ్గర చాలా కోలాహలం వినిపించింది. స్పష్టంగా తెలియటం లేదు కానీ ఏవేవో గొంతుకలు వినిపిస్తున్నాయి. మధ్యమధ్యలో ఏవేవో వింత శబ్దాలు కలగాపులగంగా వున్నాయి. సీత ఇంక కుతూహలం అణచుకోలేకపోయింది. ఈ ఇంటికి వచ్చినప్పటి నుండి ఆ బిల్డింగ్ లో ఏముందో తెలుసుకోవాలనే తపన. కానీ ఆ తపన తీరనేలేదు. అక్కడికి వెళ్ళి చూడటానికి తనకి ఇంతవరకూ అవకాశమే రాలేదు. తన సందేహాలకు సమాధానాలు దొరకలేదు. ఎన్నిసార్లు అడిగినా సూర్యమూ చెప్పలేదు. ఆవాళ ఏమిటో ఎక్కడలేని ధైర్యమూ ముంచుకొచ్చింది సీతకి. ఇన్నాళ్ళు అంత పట్టించుకోలేదు. అసలు ఇంత ఉదయమే తను ఎప్పుడూ నిద్ర లేవదు. ఒంట్లో బాగాలేక, నిద్ర సరిగ్గా పట్టక ఇవాళ చప్పున లేచేసింది. ఉదయం వేళ చల్లగాలి సన్నగా వీస్తోంది. కాస్త నడిచినట్లుగా కూడా వుంటుంది అనుకుంటూ స్వెట్టరు వేసుకుని, తలకి మఫ్లరు చుట్టుకుని, చెప్పులేసుకుని మెల్లిగా దూరాన వున్న ఆ బిల్డింగ్ వైపు నడక మొదలెట్టింది సీత. బిల్డింగ్ దగ్గరవుతున్న కొద్దీ కోలాహలం ఇంకొంచెం పెద్దగా వినిపిస్తోంది.

This Page is sponsored by Pediatric and adolescent Care Associates

Pediatric and Adolescent Care Associates

**Ravi S. Chennapragada, MD, FAAP**

*Board Certified in Pediatrics*
*Experienced and individualized care*

Daytime, evening, or weekend appointments available

*On call 24 hours a day, 7 days week for emergencies*
*Free pre-natal consultation*
*Most insurance plans accepted*

Attending pediatrician at:

*Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center*
*JFK Medical Center ▪ Somerset Medical Center*

*▪ Two convenient locations ▪*

*676 Route 202-206 North, Building 2*
*Bridgewater, New Jersey*
*(908) 927-1155*

*1667 Oak Tree Road*
*Edison, New Jersey*
*(908) 927-1155*

# TELUGU FINE ARTS SOCIETY

## Elections for the Board of Trustees for the Term April 2012 - March 2014

Nominations are called for the 9 positions of the Board of Trustees of TELUGU FINE ARTS SOCIETY (TFAS), New Jersey, for the term – **April 2014 - March 2016.** The Board of trustees are the custodians of TFAS.

Use the enclosed form to send the nomination.

The election process for the Board of Trustees involves two phases:
Phase 1: Election of Board of Trustees for 9 positions by the General Body.

Phase 2: Election of the various positions shown below by the 9 Trustees elected in Phase 1.

1. Trustee – President
2. Trustee - Vice President
3. Trustee - Secretary
4. Trustee - Treasurer
5. Trustee - Membership Services
6. Trustee – Annual Events
7. Trustee - Community Services
8. Trustee – IT Services
9. Trustee - Youth Services

The Nominating Committee will conduct both phases of the election process.

*Requirements and qualifications:*

- Any member with Two years of membership in good standing as of November 1, 2013.
- Willingness to work for the good of TFAS
- The supporters (those who nominate and those who second) must also be members of good standing as of November 1, 2013.
- The supporters should be unique to each candidate and should not have acted in any supporting role for other candidates.
- A person cannot be a candidate and also a supporter for other candidates.
- All fields of the Nomination are mandatory except Email.
- Please provide email ID, if available (Optional).

**Nominations cut-off date - December 1, 2013. Mail to:** The Nominating Committee: Dr. Satyaveni Rao, 6 Lake Shore Drive, Parsippany, NJ 07054 . (Note: Nominations must be received by the Nominating Committee by December 1, 2013. Not postmarked).

**Nominating Committee:** Sankara Rao Polepalle, Chair; Dr. Satyaveni Rao; Mrs. Radha Kasinadhuni

**Timeline:**
**November 1, 2013: List of eligible members received by Nominating Committee.**
**November 1, 2013: Nominating Committee will call for the nominations.**
**December 1, 2013: Nominations received by the Nominating Committee**
**December 20, 2013: Last date for withdrawl of the candidates**
**December 31, 2013: Mail ballots to members in good standing at least SIX MONTHS as of November 1, 2013, if elections are needed.**
**January 31, 2014: Return of ballots.**
**February 15, 2014: Announce election results (Phase 1 of elections complete).**
**March 15, 2014: Election of Office bearers. (Phase 2 of elections complete)**
**Ugadi 2014: New Trustees take charge at the Ugadi function conducted by the Outgoing Trustees.**

# TELUGU FINE ARTS SOCIETY (TFAS), New Jersey

## CANDIDATE NOMINATION FORM FOR BOARD OF TRUSTEES

## FOR THE TERM APRIL 2014 - MARCH 2016

Please type or print the information:

| | |
|---|---|
| **Name of the Nominee** | Last Name First Name |
| Address: | |
| | |
| | |
| Telephone & E-mail | |
| **Nominated by:** | Last Name First Name |
| Address: | |
| | I have been a member in good standing for 2 years as of November 1, 2013 |
| Telephone & E-mail | |
| Signature & Date: | |
| | |
| **Seconded by:** | Last Name First Name |
| Address: | |
| | I have been a member in good standing for 2 years as of November 1, 2013 |
| Telephone& E-mail | |
| Signature & Date: | |

I accept the nomination to the TFAS Trustee position. I have been a member in good standing for at least TWO YEARS by November 1, 2013.

**Signature & Date of the Nominee:**

**Nominations must be received at the following address by December 1, 2013: Dr. Satyaveni Rao, Nominating Committee, 6 Lake Shore Drive, Parsippany, NJ 07054.** (Note: Nominations must be received by Dec 1, 2013. Not postmarked)

**Nominating Committee:** Sankara Rao Polepalle, Chair; Dr. Satyaveni Rao; Mrs. Radha Kasinadhuni

**Timeline:**
**November 1, 2013: List of eligible members received by Nominating Committee.**
**November 1, 2013: Nominating Committee calls for the nominations.**
**December 1, 2013: Nominations received by the Nominating Committee**
**December 20, 2013: Last date for withdrawl of the candidates**
**December 31, 2013: Mail ballots to members in good standing at least SIX MONTHS as of November 1, 2013, if elections are needed.**
**January 31, 2014: Return of ballots.**
**February 15, 2014: Announce election results (Phase 1 of elections complete).**
**March 15, 2014: Election of Office bearers. (Phase 2 of elections complete)**
**Ugadi 2014: New Trustees take charge at the Ugadi function conducted by the Outgoing Trustees.**




**Asalatha "Asha" Vikuntam**

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

**Abrams, Hutchinson & Associates**

**10 Schalks Crossing Road**

**Plainsboro, NJ 08536**

**609-750-7300**

**Cell Phone 732-470-4717**

ఆతురతగా దగ్గరికెళ్ళిన సీత ఆశ్చర్యపోయేలా అక్కడ చాలామంది జనం కనిపించారు. వాళ్ళలో ఎక్కువమంది ఇండియన్స్ కాదు. ఇంకొంతమంది ఎవరో చూడటానికి ఇండియన్స్ లాగా వున్నారు, కానీ తేడాగా కూడా వున్నారు. రకరకాల కుక్కలకి మెడలో తాడు వేసి పట్టుకుని ఒక వరసలో ఒకరి వెనుక ఒకరిగా నిలబడి వున్నారు. ఇందాక తను వింతశబ్దాలనుకున్నది ఆ కుక్కల అరుపులు అన్నమాట అనుకుంది. రకరకాల జాతులకి చెందిన ఆ కుక్కలు అన్ని రకాల సైజుల్లో వున్నాయి. అసలు అలాంటి కుక్కలని సీత ఇంతకు మునుపెన్నడూ చూడలేదు. కొన్ని ఎంతో ముద్దు వస్తున్నాయి. ఆ బిల్డింగ్ పైన "యప్పి పప్పి" అని ఒక బోర్డు తగిలించివుంది. లైను బాగా పొడవుగా ఆ బిల్డింగ్ బయట రెండు వరసలుగా వుంది. అందరూ ఒకరి తర్వాత ఒకరుగా తమ కుక్కలతో పాటు ఆ బిల్డింగ్ లోపలికి వెళ్తున్నారు. కానీ లోపలి నుండి బయటకు వచ్చేవారి చేతిలో కుక్కలు లేవు. ఆ హడావిడి అంతా చూసిన సీత సర్వద్రష్టలా అక్కడే ఆగిపోయింది. అసలు అక్కడ ఏమవుతుందో ఆమెకి తెలియటంలేదు. ఇంతలో ఎందుకో బయటకు వచ్చిన సూర్యం అక్కడ సీతని చూసి ఆశ్చర్య పోయాడు. "ఇదేమిటీ? ఇక్కడకొచ్చావెందుకు? అసలే ఒంట్లో బాగాలేదు. ఈ చల్లగాలిలో ఇంత దూరం నడచి వచ్చావా? పద పద అంటూ కంగారుగా సీత చేయి పట్టుకుని లాగుతూ బలవంతంగా ఆమెని కారులో కుదేసి, నేను నడిచి వెళ్తానని ఆమె అంటున్నా వినిపించుకోకుండా ఇంటికి తీసికెళ్ళాడు. ఇంటికి వెళ్ళిన తర్వాత మంచం మీద ఆమెని కూర్చోపెట్టి "పడుకో సీతా! బయటికెళ్తే చల్లగాలికి మళ్ళీ జ్వరం వస్తుంది" అంటూ పడుకోబెట్టడానికి ప్రయత్నించాడు. "నా పడుకోవటం అంతా అయిపోయింది. ఇప్పుడు నేను బాగానే వున్నాను. అయినా నేనేం చిన్నపిల్లనా? ఇప్పుడు నాకు నిద్రేమి రావటం లేదు. ముందు ఇది చెప్పు నాకు, అక్కడ జనం, ఆ కుక్కలు ఇదంతా ఏమిటి? వీటితో ఆ బిల్డింగ్ లో ఏమిటి నువ్వు చేసే ఆ బిజినెస్? అంది సీత చటుక్కున మంచం మీద లేచి కూర్చుంటూ, అతని కళ్ళలోకి సూటిగా చూస్తూ, సూర్యానికి ఇంక ఈ విషయాలన్నీ సీతకు చెప్పేయాల్సిన సమయం వచ్చేసింది అనిపించింది. "ఏమి టంటే అదంతా డాగ్ సిట్టింగ్ అన్నాడు మెల్లిగా, సీత ఒక్కసారిగా వులిక్కిపడింది. "డాగ్ సిట్టింగా? అంటే ఏమిటీ" అంది అయోమ యంగా. ఈ మాటని ఇంతవరకూ ఎప్పుడూ వినలేదు ఆమె. "డాగ్ సిట్టింగ్ అంటే బేబీ సిట్టింగ్ లాగా జనాల కుక్కల బాగోగులు వారి యజమానులు లేనప్పుడు జాగ్రత్తగా చూసుకోవటం, వారి యజ మానులు రాగానే మళ్ళీ వాటిని వారికి అప్పచెప్పటం" అంటూ వివరించాడు అతను. "జాగ్రత్తగా చూసుకోవటం అంటే ఏం చేయాలి?" అయోమయంగా అడిగింది సీత. తల్లితండ్రులు పని మీద ఎక్కడకైనా వెళితే కాస్సేపు వాళ్ళ పిల్లలని చూసుకోవటం తెలుసు కానీ ఇలా కుక్కలని కూడా పిల్లల లాగా చూసుకోవ టానికి ఇలా ప్రేత్యేకమైన ఇళ్ళు వుంటాయని, అక్కడ దీనికోరకే ప్రత్యేకించి మనుషులు పని చేస్తారని, ఇది కూడా ఒక రకమైన బిజినెస్ అని ఆమె ఎప్పుడూ వినలేదు. ఈ విషయాలేవి ఆమెకి అస్సలు తెలీవు. సూర్యం చెప్తుంటే ఆశ్చర్యంగా వింటోంది. "వాటికి స్నానం చేయించాలి. వాటిని శుభ్రపరచి బాగా గ్రూమ్ చేయాలి. బయటకు తీసుకెళ్ళి తిప్పాలి. వేరే కుక్కలతో పోట్లాడకుండా చూడాలి. వేళకు వాటికి తిండి పెట్టాలి. ఇప్పుడు శెలవల సీజను మొదలైంది కాబట్టి బిజినెస్ చాలా బిజీగా వుంటుంది. సెలవలకి వూళ్ళకి వేళ్ళేవాళ్ళందరూ తిరిగి వచ్చేదాకా వాళ్ళ కుక్కలని చూసుకోవటానికి ఇక్కడ వదలి వెళ్తారు" వివరంగా చెప్పాడు సూర్యం. "ఇదా నువ్వు చేసే బిజినెస్? ఈ కుక్కలు, పిల్లులతో నా నీ వ్యాపారం? పోనీ, నీతిగా, నిజాయితీగా చేస్తున్నావు కాబట్టి ఫరవాలేదు అని అనుకున్నా ఈ విషయం నా దగ్గర దాచాలని ఎందుకు ప్రయత్నించావు? నాకు తెలిస్తే ఏమిటి నీకు కలిగే నష్టం?" ఇంకా అనుమానంగా అడిగింది సీత. సూర్యం ఈ ప్రశ్నలన్నింటినీ ఓపిగ్గా విన్నాడు. మెల్లిగా లేచి వచ్చి సీత పక్కనే మంచం మీద కూర్చున్నాడు. అనునయంగా ఆమెను దగ్గరకి తీసుకుని మెల్లిగా చెప్పటం మొదలు పెట్టాడు. "చిన్నప్పుడు చదువంటే ఇష్టం లేక ఇంట్లోంచి పారిపోయాను. కానీ ఏదో చెయ్యాలి, ఏదో సాధించాలి, జీవితంలో బాగా సంపాదించి వృద్ధిలోకి రావాలంటే కేవలం చదువొక్కటే ముఖ్యం కాదని రుజువు చేయాలి అన్న తపన మాత్రం వదలలేదు. ఒక పెద్ద షిప్ లో ఏదో పనికి కుదిరాను. అక్కడే నాకొక ధనవంతుడైన పెద్దాయనతో పరిచయం అయింది. ఒక రాత్రి ఒంటరిగా తన కేబిన్ లో వున్నప్పుడు


For the if in life®
Employee Benefit Plans
Executive Benefit Plans
Pension & Profit Sharing Plans
401(k), 403(b), SEP, 412(i) Plans
Health Insurance
Business Buy Sell Insurance
Commercial Insurance
Life Insurance
Long-Term Care Insurance
Disability Income Insurance
IRA, Roth IRA & Annuities
Retirement Planning
Estate Conservation Strategies
Auto and Home Insurance
MetLife®
One Blue Hill Plaza, 2nd Floor
P.O Box 1666, Pearl River, NY 10965
www.joseph.metlife.com
Tel. : 845-620-3115
Cell. : 845-323-3666
Get a Quote FREE
George Joseph
Financial Services Representative
Investment Adviser Representative
e-mail: gjoseph@metlife.com
CA Lic.# OE85378
Metropolitan Life Insurance Company(MLIC), New York, NY 10036.
Some health insurance products offered by unaffiliated insurers through the Enterprise General Insurance Agency Inc.(EGA), 300 Davidson Avenue Somerset, NJ 08873-4175.
Securities and investment advisory services offered by MetLife Securities, Inc. (MSI) (member FINRA/SIPC), and a registered investment advisor. Auto and Home Insurance offered by Metropolitan Property and Casualty Ins. Co. (Met P&C®) and affiliates, Warwick, RI. MLIC, the EGA, MSI and Met P&C® are MetLife companies.
L1210150024[exp0112][AZ,CA,CT,FL,GA,MA,MD,NC,NJ,NY,OK,PA,TX,VA]

ఆయనకి హార్ట్ ఎటాక్ వచ్చింది. నేను వెంటనే అదే షిప్ లో వున్న కార్డియాలజిస్ట్ చేత ఆయనకు సరైన వైద్య సహాయం సమయానికి అందేలా చేసాను. ఆలస్యమేమి లేకుండా సరైన ట్రీట్మెంట్ వెంటనే అందటం వలన ఆయన బతికారు. దీనిలో నా ప్రమేయం చాలా తక్కువ వున్నా నేనే ఆయన ప్రాణదాతనని ఆయన మనసులో బాగా నాటుకుపోయింది. ఆయనకి నా అన్న వారంటూ చిన్నప్పుడే దూరం అయ్యారట. నన్ను దగ్గరకు తీసి ఆయనతో పాటు అమెరికా తీసుకొచ్చారు. తన ముసలి వయసులో నన్ను నిజంగా ఒక వారసుడిలాగా చూసి ఆయన వ్యాపారం, డబ్బు అంతా నాకు అప్పచెప్పి ఫ్లొరిడా లో వున్న తన సమ్మర్ హౌస్ కి వెళ్ళిపోయారు. అలా ఇక్కడికి సులువుగా వచ్చి ఈ జీవనోపాధిలో పడిపోయాను. ఏ బాధ్యతలు లేకుండా ఒంటరిగా వున్నాను కాబట్టి నైట్ స్కూల్స్ కి వెళ్ళి అనేక వొకేషనల్ స్కిల్స్ లో డిప్లమాలు సంపాదించాను. వ్యాపారంలో బాగా నిలదొక్కుకుని దాన్ని మరింత వృద్ధి చేసాను. ఆ పెద్దాయన తన ఆస్తి, వ్యాపారం సరైన చేతుల్లో క్షేమంగా వున్నాయన్న సంతృప్తితో ఫ్లొరిడాలో హాయిగా వున్నారు. వ్యాపార వివరాలన్నీ ఎప్పటికప్పుడు నేను ఆయనకు చెప్తూనే వుంటాను. ఇదంతా ఒక సినిమాలా చకచకా జరుగుతూనే వున్నా నా మనసులో మాత్రం నీ గురించిన ఆలోచనలు ఎంతమాత్రమూ పోలేదు. చిన్నప్పటినుండీ రాజకుమారి లాగా పెరిగావు. ఒక మహారాణి లాగా నిన్ను చూసుకోగల స్థోమత సంపాదించేదాకా ఇండియా రాకూడదనుకున్నాను. ఈ లోపల నీకు ఎక్కడా ఏ సంబంధమూ కుదరకూడదని ఆ దేవుడికి వేయి విధాల మొక్కుకునేవాడిని. నీకు నా మీద ఎంత ప్రేమ వున్నా తల్లితండ్రుల వత్తిడిని ఆడపిల్లవి తప్పించుకోలేవు కదా! రాత్రింబవళ్ళు ఇదే ధ్యాసతో కష్టపడి పని చేసాను. ప్రతీ డాలరు కూడబెట్టాను. నిన్ను అందుకోగల స్థితికి ఎదగాలి, నిన్ను అందలాలు ఎక్కించే సుఖాలన్నీ సంపాదించాలి. మామయ్య, అత్తయ్యలకి కంప్లైంట్ చేయటానికి ఏ కారణమూ వుండకూడదు. ఇదే నా గమ్యం. ఈ గమ్యాన్ని చేరటానికి చేసిన నా ప్రయత్నాలకి ఆ దేవుని కృప కూడా తోడైంది. కొద్ది కాలంలోనే ఆ టార్గెట్ ని చేరుకున్నాను. ఇంక ఏ మాత్రమూ ఆలస్యం చేయ కుండా ఇండియా వెళ్ళి అందరినీ కలిసాను. నీకింకా పెళ్ళి కాలేదని తెలిసి నేనెంత సంతోషించానో,ఎంత తేలికగా వూపిరి తీసుకున్నానో ఆ దేవుడికే తెలుసు. నాకు తెలిసిపోయింది, నువ్వు నా కోసమే ఎదురు చూస్తున్నావని. అసలు నిన్ను నా కోసమే ఆ దేవుడు పుట్టించాడు. నా అదృష్టం కొద్దీ మామయ్య, నాన్న నా వ్యాపారం గురించి ఎక్కువ వివరాలడగలేదు. అలా అడిగే సందర్భం ఏదీ రాకుండా జాగ్రత్త పడ్డాను. నీతో నా పెళ్ళి కావటం నిజంగా నా అదృష్టమే! అర్హత లేకపోయినా నాకొక అప్సరస దొరికింది. ఈ అపురూపమైన అందాలరాశిని కాలు కింద పెట్టనీయకూడదు. మహారాణి భోగాలలో ఓలలాడించి ఈ ప్రపంచంలో ఏ మొగుడూ ఏ పెళ్లానికీ ఇవ్వనన్ని సుఖాలలో ముంచెత్తాలి. ఇప్పుడు నా దగ్గిర దీనికి కావలసిన హంగులు, ఫరవాలేదు, బాగానే వున్నాయి. కానీ నీకు జంతువులంటే భయం అన్న సంగతి నాకు బాగానే గుర్తుంది. ఎంతో ముద్దొచ్చే చిన్న కుక్క పిల్లలని చూసి కూడా చిన్నప్పుడు భయపడి ఏడ్చేదానివి. మరి నేను చేస్తున్న ఈ కెన్నెల్ బిజినెస్ సంగతి తెలిస్తే నువ్వు ఎలా రియాక్ట్ అవుతావు? భయపడి పారిపోతావా? లేక కుక్కలు, పిల్లులతో బిజినెస్ ఏమిటని నన్ను చిన్న చూపు చూస్తావా? లేక నీకు ముందే నిజం చెప్పలేదని అసహ్యించుకుంటావా? వీటిల్లో ఏది జరిగినా నేను భరించలేను. నన్ను విడిచి, నువ్వు లేకుండా నేను ఒక్క క్షణం కూడా వుండలేను. అందుకే నీకు ఈ దేశం పద్ధతులన్నీ బాగా అర్ధమయి, ఇది కూడా ఒక గౌరవప్రదమైన వృత్తి అన్న నిజాన్ని నువ్వు గుర్తించేదాకా ఎలాగో కష్టపడి ఈ విషయాన్ని నీ దగ్గర దాచాలని నిర్ణయించుకున్నాను. తర్వాత అదను చూసుకుని నీ కన్ని విషయాలు చెప్పచ్చని, అంతా దగ్గరుండి నీకు చూపించవచ్చని అనుకున్నాను. పోనీలే, ఈ లోపలే నీకిలా చెప్పవలసిన పరిస్థితి వచ్చినా, నాకేమి బాధగా లేదు. నా పనిలోని గౌరవం, నా మనసులోని నిజాయితీ, నా ప్రేమలోని గాఢత్వం నువ్వు గుర్తిస్తే చాలు"

తన గుండెకి దగ్గరగా వున్న సీత తలని ఇంకొంచెం గాఢంగా దగ్గరికి లాక్కుంటూ అన్నాడు సూర్యం. సీత అంతా చాలా జాగ్రత్తగా వింది. అంతా ఆకళింపు చేసుకుంటున్న కొద్దీ సూర్యానికి తనంటే ఎంత ప్రేమో, కేవలం తనకోసం, తనని పొందడంకోసం, తనని సుఖపెట్టడం కోసం అతను ఎంత శ్రమ పడ్డాడో, ఎంత వ్యయప్రయాసలని తట్టుకున్నాడో, రాత్రింబగళ్ళు ఒంటరిగా ఎంత

# BALACHANDAR JAYARAMAN

**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**282 SAVOY AVENUE**
**EDISON, NJ 08820**

**Email: balajayaraman@msn.com**
**732-539-0924 (tel)**
**732-382-3151 (fax)**

**Member: AICPA**
**Member: NJSCPA**

**Licensed as CPA in NJ & IL**



**Free Initial Consultation** **Low Cost / High Quality Service**

**Prompt & Individual Attention by a CPA**

**On-Time Performance** **High Customer Satisfaction**

- *Tax Planning and Preparation*
- *Accounting and Auditing Services*
- *New Business Setup*
- *Financial Statements: Compilations, Reviews & Audits*
- *Sales Tax and Payroll Tax Returns*
- *Financial and Compliance Services for Government Programs*
- *For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits*

*CALL ME AT 732-539-0924*

శ్రమించాడో తేలికగానే తెలుస్తోంది. మనసా, వాచా, కర్మణా తనని ఇంత గాఢంగా ప్రేమించే మనిషి ఎంతో పుణ్యం చేస్తే కానీ దొర కరు.ఇలాంటి మనిషిని, ఇంతటి అదృష్టాన్ని ఏమైనా సరే, తను వదులుకోదు అనుకుంటోంది మనసులో. సీత దగ్గరనుండి ఎలాం టి సమాధానమూ రాకపోయేసరికి మళ్ళీ సూర్యమే అన్నాడు. "ఈ సెలవల్లో నా బిజినెస్ చాలా బిజీగా వుంటుంది. ఈ హడావిడి కొంచెం తగ్గగానే మనం ఫ్లొరిడా వెళదాము. నాకు సహాయం చేసి నన్ను ఇంత చేసిన ఆ పెద్దాయన అక్కడ వున్నారు. ఆయనకు విషయాలన్నీ వివరించి ఈ కెన్నల్ బిజినెస్ ని అమ్మేసి ఇంకేదైనా నీకు నచ్చే బిజినెస్ ని మొదలెడదాము. కొంచెం ఓపిక పట్టు సీతా! ఈసారి నీకు నచ్చే బిజినెస్ ఎన్నుకుని నాకు చెప్పు" అనునయంగా అన్నాడు సూర్యం. సీతని సంతోషపెట్టాలని, సంతృప్తి పరచాలని ఆమెకి అయిష్టమైన పనులేవీ, చిన్నవైనా, పెద్ద వైనా, ఏవైనా సరే, చేయకూడదన్న తాపత్రయం అతని మాట ల్లో స్పష్టంగా తెలిసిపోతోంది. సీత మెల్లిగా తలెత్తి అతని కళ్ళలోకి సూటిగా చూసింది. "నువ్వు ఏ బిజినెస్ చేసినా నీతిగా వున్నం తకాలం నాకు అది గౌరవమే! నామీద ప్రేమతో నాకోసం నువ్వు అంత కష్టపడినప్పుడు నీకోసం, నీమీద ప్రేమతో నేను కుక్క పిల్లలంటే ఇష్టాన్ని తెచ్చుకోలేనా? నాకు యప్పీ పప్పీ అంటేనే ఇష్టం అంది మెల్లిగా నవ్వుతూ, తన ప్రేమనంతా మాటలలో పలికించటానికి ప్రయత్నిస్తూ.

సూర్యం తేలికగా వూపిరి తీసు కున్నాడు. మనసులో మధన తీరి సంతోషంతో సీతని దగ్గరకు తీసుకున్నాడు.

(అయిపోయింది)

## పల్లెల్లో జీవితమే హాయి!

డా. గవరసాన సత్యనారాయణ

*"పచ్చని పైరుల మైదానాలు*
*పరుగులెత్తే లేగ దూడల విన్యాసాలు*
*పిల్ల కాల్వలలో పిల్లల ఈదులాటలు*
*వీధి వెంట ఆప్యాయంగా పలకరింపులు" (కరణం లుగేంద్ర పిళ్ళై)*

నేను పుట్టింది పిఠాపురంలో అయినా, పెరిగింది తూర్పు గోదావరి జిల్లాకు చెందిన గొల్లప్రోలు పల్లెలో. ఇప్పుడు గొల్లప్రోలు మున్సిపా లిటీ కాబోతుంది! లుగేంద్ర చెప్పినట్లు "పచ్చని పైరుల మైదా నాలు" గొల్లప్రోలులో ఉన్నాయి. ఊరికి ఉత్తరాన్న మెరక వ్యవసా యము, దక్షిణాన్న పల్లపు వ్యవసాయముతో పచ్చటి పొలాలు ఉండేవి. గొల్లప్రోలు మీదుగా పిఠాపురం శనివారం పశువుల సంత కు తోలుకునివెళ్ళే "పరుగులెత్తే లేగ దూడల విన్యాసాల"ను చూసేవాళ్ళము. పిల్లకాల్వలు లేవుకాబట్టి, పిల్లల ఈదులాటలను చూడలేదు. మా ఊరికి ఏడు మైళ్ళ దూరములో సముద్రతీరాన ఉప్పాడ ఉంది. అక్కడ లేళ్ళలా పరుగులు పెట్టే జాలారి పిల్లలు, వస్తున్న సముద్రపు అలలలోనికి దూకి, ఈత కొట్టటం చూస్తే, నాకూ ఈత వస్తే బాగుండును కదా అనిపిస్తుంది. ఈనాడు గొల్ల ప్రోలు గ్రామమునకు పోతే, దారిలో (అమెరికా నుండి వచ్చిన) నన్ను ఆపి, 'వీధి వెంట ఆప్యాయంగా పలకరింపులు" చేసిన మిత్రులు ఉన్నారు. చిన్నతనములో 'పల్లె జీవితమే హాయి' అని పిస్తుంది. వయస్సు వచ్చిన తరువాత, పల్లెల్లో సరైన ఆదాయ ము లభించే ఉద్యోగము దొరకక, పట్నాలకు వలసపోతున్నారు. మదిలో కనిపించే 'పల్లె జీవితమే హాయి' అనే చిత్రము, నిజ జీవితములో కనిపించదు.

**నేటి పల్లెల్లో జీవనం:** భారతదేశములో, *2011* సంవత్సరంలో వేసిన జనాభాలెక్కల ప్రకారం, *6,40,867* పల్లెటూర్లు ఉన్నాయి. అందులో *83* కోట్ల *30* లక్షల ప్రజలు నివసిస్తున్నారు. ఎక్కువ మంది వ్యవసాయమే వృత్తిగా పల్లెల్లో జీవనం సాగిస్తున్నారు. పంట పండించుటకు అవసరమైన విత్తనాల, ఎరువుల ధరలు పెరిగిపోయాయి. పండించిన పంటకు తగిన ధర రావడం లేదు. దేశములో వ్యాపారవర్గాలు ఆర్థికముగా బాగుపడితే, సమాన ముగా రైతుల ఆర్థికస్థితి మెరుగుపడలేదు. రైతుల ఆదాయం తగ్గి పోయింది. వ్యవసాయము మీద ఆధారపడిన కూలీల జీవితం బాగుపడలేదు. పల్లెల్లో నూటికి ముప్పైమంది బీదలుగా ఉన్నారు. పనికోసం పల్లెల్ని వదిలి వలసపోయేవారు ఉన్నారు. పనిలేని వారికోసమే మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ ఆక్ట్ *2005*ను పల్లెల్లో ప్రవేశపెట్టారు. ఈపథకము వల్లన

**THIS PAGE IS SPONSORED BY VENKAIAH DAMA**

# VENKAIAH DAMA MS PE. CLU. ChFC

143-02 45· AVE. FLUSHING, NY 11355
PHONE: (718) 886 4077 FAX: (718) 886 7007
PHONE®: (718) 762 7173 E-mail: venkaiah.dama@nmfn.com

**(In Financial Services since 1976)**



**TAX SAVINGS and/or DEFERRALS**

JOINT COMPLIFE INSURANCES
529 COLLEGE SAVINGS PLAN
FIXED & VARIABLE ANNUITIES
IRAS: REGULAR, ROTH, SEP, SIMPLE & NON-QUALIFIED
KEOGH & CORPORATE PENSION PLANS
REQUIRED MINIMUM DISTRIBUTIONS
FOUR WAYS TO REDUCE CAPTIAL GAIN TAXES

కనీసం సంవత్సరములో వందరోజుల పనిని పల్లెల్లో కల్పిస్తున్నారు. కనీసవేతనము రోజుకి *120* రూపాయలు ఉండేలా ఏర్పాటు చేసారు. అవసరమైన పని చేయించుకునే హక్కు పంచాయతీకి ఇచ్చారు. పల్లెలలో ఎవరికీ ఏపనికావాలో చెప్పే సంస్థ లేదు. దొంగలెక్కలు రాసి ప్రభుత్వ అధికార్లు, కాంట్రాక్టర్లు, కూలీలకు ఇవ్వవలసిన డబ్బును జేబులలోనికి వేసుకుంటున్నారు. వీరి వెనుక రాజకీయనాయకుల 'హస్తము' కూడా ఉందని చెప్పుకోవడము విన్నాను. వీటికీ విరుగుడుగా ఆధార్ కార్డులు ప్రవేశపెట్టి బ్యాంకులద్వారా, లేదా పోస్ట్ ఆఫీసుద్వారా, చేసిన పనికి కూలీ ఇచ్చే పద్ధతిని ప్రవేశపెట్టారు. లంచము ఇవ్వకుండా నిలబడగల ధైర్యము కూలీలకు వచ్చినపుడే వారికి రావలసిన కూలి వస్తుంది.

ఆంధ్రప్రదేశ్ లో చదువుకున్న మగవారు *75.6* శాతం, స్త్రీలు *59. 7* శాతం ఉన్నారు. చదువుకి అభివృద్ధికి ముడి ఉంది. ఎక్కడైతే చదువుకున్నవారు ఎక్కువగా ఉంటారో అక్కడ ఆర్థికముగా బలపడతారు, వారికే ఉద్యోగాలు వస్తాయి. పల్లెలలో చదువుకున్నవారు తక్కువగా ఉండటం మనం గమనించిన విషయమే. పిల్లలు చదువుకొనుటకు వీలుగా 'రైట్ ఆఫ్ చిల్డ్రన్ టు ఫ్రీ అండ్ కంపల్సరీ ఎడ్యుకేషన్ ఆక్ట్ *2009*'ను పార్లమెంట్ ఆమోదించింది. పల్లెల్లో పిల్లలు, ముఖ్యముగా ఆడపిల్లలు బడికి వెళ్ళుట లేదు. స్త్రీలలో అక్షరాస్యత తక్కువగా ఉండుటకు సాంఘిక పరిస్థితులే కారణం. చదువుకుంటే లాభమా? చదువుకున్నవారికి కూడా ఉద్యోగాలు రావటం లేదు. వృత్తివిద్యను నేర్పేసంస్థలు పల్లెలో లేవు. హైస్కూల్లో చదివిన పల్లెటూరి పిల్లలు, తల్లిదండ్రులు చేసే వృత్తులు చేపట్టకుండా, నిరుద్యోగులుగా తిరుగుతున్నారు. వీధిలో వెలిగించిన దీపాలతో చదువుకుని పైకి వచ్చిన వారు ఉన్నారు. విద్యుదీకరణతో పిల్లలు పరీక్షలకు రాత్రిళ్ళు చదువగలుగుతున్నారు. తగినంత విద్యుత్ శక్తిని ప్రభుత్వం ఉత్పత్తి చేయలేక 'కరెంట్ కట్'లను అమలు పరిచి పిల్లల చదువుకి ఆటంకం కలుగచేస్తోంది. విద్యుత్ శక్తి పంపిణీని పల్లెల్లో, రోజులో *12* గంటలు నిలిపివేస్తున్నారు. పట్నాలలో *3* గంటలపాటు కరెంటు కట్ ను అమలు పరుస్తున్నారు. పల్లెలో, పట్నాలలో ఉండేవారు భారతీయ పౌరులే! అయినా ప్రభుత్వానికి పల్లెలపై చిన్నచూపు ఉంది. కరెంటు లేకపోతే ఫ్రిజ్ లు పనిచేయవు. ఫ్రిజ్ లలో నిలవ చేసిన వేక్సీన్లు పాడయిపోతాయి. కరెంటుతో పనిచేసే లేతు

లు, మరలు పనిచేయవు. పనిలేకపోతే ఆదాయము ఉండదు. పల్లెల్లో బ్రతుకుట కష్టమే!

**రేపటి పల్లెల్లో జీవనం:** పల్లె ప్రజలు అమాయకులు కారు. రాజకీయ నాయకులు చెప్పినదానిని వింటారు, కాని నమ్మరు. అందుకే పల్లెల్లో విచ్చలవిడిగా డబ్బును వెదజల్లి ఎన్నికలలో గెలవాలని రాజకీయశక్తుల ఊహ. చోటానాయకుల నుండి బడానాయకుల వరకు పల్లెల్లో ప్రగతి లేకపోవడానికి కారణం వీరే! ప్రతి ఊరిలో ప్రాజెక్ట్ ప్రారంభములో వేసిన నాలుగైదు శంఖుస్థాపన రాళ్ళు ఉంటాయి. వేసినరాళ్లు వేసినట్లుగానే ఉండిపోతాయి. ప్రాజెక్టుల గురించి ఎవ్వరు పట్టించుకోరు. ప్రాజెక్టులు రెండు లేక మూడు సంవత్సరాలలో పూర్తి చేయాలని శాసనం చెప్పదు. ప్రజాస్వామ్యములో ప్రజలే ముందుకి వచ్చి సమస్యలను ఎలా పరిష్కరించాలో చెప్పాలి. ప్రజలు కోరిన సమస్యా పరిష్కారాన్ని రాజకీయనాయకులు అమలుచేయాలి. పల్లెలు బాగుపడాలి అంటే గ్రామప్రజలు పట్టించుకోవాలి. పల్లెల్లో ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. పండించిన పంటపై వీరి ఆదాయం ఆధారపడి ఉంటుంది. ప్రపంచబ్యాంకు వారి అంచనా ప్రకారం, చైనాలో, వియత్నాంలో పండించిన వరి ఉత్పత్తి కన్నభారతదేశములో పండించిన వరి ఉత్పత్తి, సగానికి సగం తక్కువగా ఉందని తేలింది. వరివ్యవసాయంలో అధికదిగుబడి వచ్చేలా తగిన రీసెర్చ్ ' జరగాలి. పల్లెల్లో జీవించేవారి ఆదాయాన్ని పెంచే టెక్నాలజీని రూపొందించాలి.

**పల్లెల నుండి పట్నాలకు వలస** : వ్యవసాయముపై ఆధారపడిన వారికి *12* నెలలలో *6* నెలలే పని ఉంటుంది. సరిగ్గా వర్షాలు పడితే పొలాలలో పని ఉంటుంది. అధికవృష్టి, అనావృష్టి వల్లన రైతులకు ఇబ్బంది కలుగుతుంది. వారి ఆదాయము తగ్గుతుంది. ఆదాయము పెరగాలి అంటే పల్లెల్లో పాడిపశువులు, కోళ్ళ పెంపకము చేయాలి.పాడిపశువులను, కోళ్ళను పెంచేవారికి *12* నెలలపాటు పని ఉంటుంది. పల్లెల్లో మనుషులు ఉండుటకు ఇళ్ళే లేకపోతే, పశువులకు, కోళ్ళకు నీడ ఎలా లభిస్తుంది? తెలివైనవాళ్ళు, చదువుకున్నవాళ్ళు పల్లెల్ని వదలి ఉద్యోగాల కోసం పట్నాలకు వలసపోతున్నారు. చదువురానివారు, పట్నాలు పోవటానికి సిద్ధముగా లేనివారు, పల్లెల్లో మిగిలిపోతున్నారు. ఒకప్పుడు పల్లెల్లోని ప్రజలు పట్నాలకు పోకుండా ప్రభుత్వం చాలపధకాలను


Livingston Pediatrics

You are our top priority!

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



Dr. Ramalakshmi Yeramilli, MD
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

www.livingstonpediatrics.com

New Patients Welcome!

We handle the health care needs of infants, children and adolescents.

732-246-7171
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla español, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances

ప్రవేశపెట్టింది. అయినా పట్నాలు పెరుగుతున్నాయి. పల్లెల్లో లభించని సౌకర్యాలు పట్నాలలో లభిస్తున్నాయి. అందువల్లనే మాజీ భారతదేశ అధ్యక్షులు డాక్టర్ అబ్దుల్ కలాం గారు **'పుర'** అంటే 'పట్నాలలో లభించే సౌకర్యాలు పల్లెప్రాంతములో లభించే పథకము' ను ప్రవేశపెట్టారు. పల్లె ప్రజల ఆదాయం పెరిగినపుడే ఈ పథకము ఉపయోగపడుతుంది.

**ప్రపంచ వ్యాప్తముగా పట్నాలు కానున్న పల్లెలు** : ఐక్యరాజ్యసమితి వారి ఆర్థిక, సాంఘిక వ్యవహారాల శాఖ వారిచ్చిన రిపోర్ట్ ప్రకారం ప్రపంచదేశాలలో *50*శాతం ప్రజలు పట్నాలలో నివసిస్తున్నారు. *2050* సంవత్సరము నాటికి అభివృద్ధి చెందిన దేశాలలో *86* శాతం, అభివృద్ధి చెందుతున్న దేశాలలో *64* శాతం ప్రజలు పట్నాలలో నివసిస్తారు. *2011* జనాభా లెక్కల ప్రకారం భారతదేశములో *7935* పట్నాలు ఉన్నాయి. వీటిలో *37* కోట్ల *30* లక్షల మంది నివసిస్తున్నారు. భారతదేశములో నూటికి *28* మంది పట్నాలలో నివసిస్తే, పాకిస్తాన్లో నూటికి *34* మంది పట్నాల్లో నివసిస్తున్నారు. పట్నాలలో బీదవారు నివసించటానికి వీలుగా 'స్లమ్స్' ఉన్నాయి. ఆ స్లమ్స్ లో ఉన్న ఇళ్ళల్లో నూటికి *15* ఇళ్ళల్లోనే మంచినీటి సదుపాయము, మరుగుదొడ్డి, విద్యుత్ శక్తి ఉన్నాయి.

**పల్లెలు బాగుపడటానికి దారి ఏది?** : ఈ వ్యాసకర్త ఒకపుడు పెరిగిన గొల్లప్రోలు గ్రామములో నివసించాలని కోరుకున్నాడు. రోజురోజుకి పల్లెల్లో జీవనం కష్టమయిపోతున్నది. మిత్రులంతా పట్నాలకు చేరుకుంటున్నారు. పల్లెల్లో జీవనం సుగమము కాదు అన్న విషయం స్పష్టముగా తెలుస్తున్నది. ప్రభుత్వాధికారులలో పల్లెల్లు అంటే చిన్నచూపు పోవాలి. భారత దేశ భూతపూర్వ అధ్యక్షులు శ్రీ అబ్దుల్ కలామ్ గారు సూచించిన 'పురా' కార్యక్రమాన్ని చేపట్టి, పల్లెల్లోని ప్రజలుకూడ పట్నాలప్రజలతో సమానం అని అందరూ గ్రహించాలి.


*References*

1. *http://lugendra.blogspot.com/2011/08/blog-post_30.html*
2. *http://censusindia.gov.in/2011 prov results/paper2/data_files/india/Rural_Urban_2011.pdf*
3. *http://data.worldbank.org/topic/agriculture-and-rural-development*
4. *Price of rice. http://www.agriwatch.com/*
5. *India' decade of development: http://globalcenters.columbia.edu/mumbai/files/mumbai/content/CGC_WP4_Indias_Decade_of_Development_II.pdf*
6. *The Mahatma Gandhi National Rural Employment Guarantee Act. http://nrega.nic.in/netnrega/home.aspx*
7. *Rural Development. http://planningcommission.nic.in/plans/mta/11th_mta/chapterwise/chap12_rural.pdf*
8. *Right of Children to Free and Compulsory Education Act. http://www.unicef.org/india/education_6144.htm*
9. *World Urbanization Prospects. http://esa.un.org/unup/pdf/WUP2011_Highlights.pdf*
10. *Survey of homes in urban india by Rahul Srivatsava. http://infochangeindia.org/urban india/backgrounder/cities-as-habitats-survey-of-homes-in-urban-india.html*
11. *India Slums: 1 In 6 Indian City Dwellers Live In Conditions 'Unfit For Human Habitation.'*
12. *http://www.huffingtonpost.com/2013/03/22/india-slums_n_2931634.html*
13. *India: Issues and Priorities for Agriculture. http://www.worldbank.org/en/news/feature/2012/05/17/india- agriculture-issues-priorities*


## అమెరికాంధ్ర కథా సాహిత్యంలో 'హాస్యం'


డాక్టర్. తన్నీరు కళ్యాణ్ కుమార్, తెనాలి (ఇండియా)


తెలుగు వారు హాస్య ప్రియులు. అమెరికా తెలుగు కథాసాహిత్యంలో హాస్య కథలకు ఒక ప్రత్యేక స్థానం వుంది. చమత్కారానికి కొంత వెటకారం, కొంత కల్పన జోడిస్తే హాస్య రచనకి పునాది పడుతుంది. అమెరికా జీవనంలో తమకు ఎదురైన అనుభవాలకు, సంఘటనలకు హాస్యాన్ని జోడించి కథకులు కథలను సృజియించారు. ఈ కథకులు పాటకులకు హాస్యాన్ని అందిస్తూనే అప్పుడప్పుడు సందర్భోచితంగా చిన్నగా చురకలు అంటిస్తూ ఉంటారు. అమెరికాంధ్రుల జీవితాన్ని దగ్గరగా పరిశీలించి, వారి అనుభవాలకు విలువ కట్టి, వాటికి రూపకల్పన చేసి, పాఠకుల మనస్సులో నాటుకునేటట్లుగా ఈ కథల్లోని కథనం సాగుతుంది. అమెరికాకు వచ్చిన తొలినాళ్ళలో ఆ సరికొత్త సమాజంలో ఎదురయ్యే వింత అనుభవాలకు హాస్యాన్ని జోడించి

చెప్పడం కొన్ని కథలలో కనిపిస్తుంది. అమెరికాలో పుట్టకపోయినా, అక్కడకు వలస వచ్చిన తెలుగు అమెరికన్లు తమ సంస్కృతి, ప్రకృతి – వికృతులను స్మరించుకొని, మురిసిపోయి ఆనందించే మధుర క్షణాలను ఈ కథలు సమకూర్చి పెడతాయి.

అమెరికా తెలుగు కథాసాహిత్యంలో హాస్యాన్ని పండించిన కథకులలో వంగూరి చిట్టెన్ రాజు గారు అగ్రగణ్యులు. హాస్యాన్ని సృష్టించడంలో ప్రత్యేకమైన శైలీ, ధోరణి కల కథకులు ఆయన. ప్రతి కథలోనూ విసుర్లు, కసుర్లు, చెణుకులు, మెరుపులు, విశేషాలు, తమాషాలతో తన అమెరికా అనుభవాలని కథలుగా వ్రాసారు. ఆయన రచించిన '**అమెరికాలక్షేపం**' ఐనా, '**అమెరికామెడి**' ఐనా, '**అమెరికాకమ్మ**' ఐనా... ఏ కబుర్లైనా హాస్యమే వాటి పరమావధి. నవ్వించడమే వాటి ధ్యేయం. ఆయన సృష్టించే హాస్యం నిత్య నూతనం. చిట్టెన్ రాజు గారు రకరకాలుగా పాఠకుల్ని హాస స్థాయి భావస్థితిలోకి దింపడానికి ప్రయత్నిస్తుంటారు. ఒకసారి రచయిత తనను తాను పరిహసించుకున్నట్లు, మరొకసారి తనలాంటి మరికొన్ని (శివరాం, క్వీన్ విక్టోరియా) పాత్రలతో పరిహసిస్తున్నట్లు కనపడినా, ప్రతి పాఠకునికి ఈ రచనలలో తానే కథా నాయకుడుననే భావనను కలుగజేస్తుంటారు. ఎవరిని కించపరచకుండా తనకు పరిచయమైన పరిస్థితులనే నేపథ్యంగా వాడి, తనకు తెలిసిన వ్యక్తులనే పాత్రలుగా మార్చి, ఆ పాత్రల చేతనే మాట్లాడిస్తూ, ఆహ్లాదకరమైన హాస్యాన్ని కుమ్మరించడంలో చిట్టెన్ రాజు గారు సిద్ధహస్తులు. చిట్టెన్ రాజు గారి కథలన్నీ ఉత్తమ పురుషలో సాగుతాయి. అమెరికాకు వచ్చిన కొత్తలో క్షవరం చేయించుకోవడానికి వెళ్ళిన రచయిత కేశ క్షవరంతో పాటుగా, జేబు క్షవరం కూడా చేయించుకున్న వైనాన్ని '**జులపాల కథ**' తెలియజేస్తుంది. అమెరికాకు వచ్చిన తొలినాళ్ళల్లో తాను చేయించుకున్న తొలి క్షవరానికి 25 సంవత్సరాలు పూర్తి కావడంతో ఆనాటి చేదు జ్ఞాపకాన్ని, తీపి జ్ఞాపకంగా మననం చేసుకుంటూ అదే క్షవరశాలకు వెళ్ళిన రచయితలకు తిరిగి ఆలాం టి అనుభవమే ఏవిధంగా ఎదురైయిందో '**రెండో జులపాల కథ**' తెలుపుతుంది. అమెరికాలోని తెలుగువారు ఆవకాయ పచ్చడి రుచిని ఆస్వాదించడానికి చేసే ప్రయత్నాలకు, హాస్యాన్ని జోడించి రచయిత పాఠకుల ముందుంచిన కథ '**అమెరికావకాయ కథ**'.


# Simhadri M Gupta MD

## Board Certified in Neurology since 1998

**Trained at Mt Sinai Hospital, NY city**
**Subspecialty Neuromuscular disease**

Office Locations

| | |
|---|---|
| 2 Lincoln Highway, Suite 302 | 81 Veronica Avenue, suite 201 |
| Edison, NJ 08820 | Somerset, NJ |

Telephone: 732-548-1770; 732-548-1778 Fax 732 548-1772

Languages: English, Telugu, Gujarati, Hindi, Kannada and other translations

తెలుగు ఛానళ్ళ రాకతో అమెరికా గడ్డపై తెలుగు సంస్కృతి దేదీప్యమానంగా వెలుగొందుతుందని భావించిన రచయితకు, ఆ ఛానళ్ళు ఎలాంటి విషాద స్మృతుల్ని మిగిల్చిందో '**బుల్లితెర భాగవతం**' అనే కథ తెలుపుతుంది. అమెరికాలో ఉద్యోగాల స్థితిగతులను గూర్చి, ఆ ఉద్యోగాలను సాధించడంలో పాటించవలసిన మెళుకువలను గూర్చి '**నిరుద్యోగ పర్వం**' కథ హాస్యంగా చెబుతుంది. కంప్యూటర్ రంగంలో ఉద్యోగాల కోసమని లక్షలు ధారపోసి కొండంత ఆశతో అమెరికాకు వచ్చిన భారతీయ యువకులు ఎలా మోసపోతున్నారో '**చేగోడి కంప్యూటర్ కంపెనీ**', '**రెండో చేగోడి కంప్యూటర్ ప్రోగ్రామర్ కథ**' అనే కథలు వ్యంగ్యంగా చెబుతాయి. జీవితంలో తాము అనుభవించిన విషాదాన్ని సైతం హాస్యంగా మార్చి, పాటకులను ఆహ్లాదపరిచిన హాస్య కథాబ్రహ్మలు తెలుగు కథాసాహిత్యంలో అతి కొద్దిమంది మాత్రమే వున్నారు. ఇట్టి వారి జాబితాలో చిట్టెన్ రాజు గార్కి  స్థానం కల్పించిన కథ '**సంధి ప్రేలాపన కథ**'. బైపాస్ సర్జరీ చేయించుకొని ఆసుపత్రిలో మంచంపై తాను అనుభవించిన బాధను కూడా, హాస్యంగా మార్చి రచయిత ఈ కథలో పాఠకుల ముందుంచారు. పంటినొప్పి వైద్యం నిమిత్తమై అమెరికాలో రచయిత తాను పడిన పాట్లుకు, హాస్యాన్ని జోడించి పాఠకుల ముందుంచిన కథ '**దంత వేదాంతం కథ**'. పాత తరం నుండి, కొత్త తరానికి రవాణా చేయబడిన జీవితాన్ని గూర్చి కారు మిషగా పెట్టుకొని చిట్టెన్ రాజు గారు హాస్యంగా నడిపిన కథ '**అమెరికా మజిలీ – వాహన యోగం**' కథ. భారతదేశంలో మాట్లాడే ఇంగ్లీషుకు, అమెరికాలో మాట్లాడే ఇంగ్లీషుకు మధ్య గల వ్యత్యాసాన్ని '**భాషాదోషం**' అనే కథ చమత్కారంగా చెబుతుంది. అవగాహన లేకుండా అమెరికాలో వ్యాపారం మొదలుపెడితే నడ్డి ఎలా విరుగుతుందో '**సొంత వ్యాపారం కథ**' తెలుపుతుంది. భారతదేశంలో ఉండగా ప్రాణానికి ప్రాణంగా ఉన్న మిత్రులు సైతం అమెరికాకు వస్తే ఎంత బద్ధ శత్రువులుగా మారిపోతారో '**కంచం మంచం కథ**' తెలుపుతుంది. అమెరికాలోని తెలుగు సంఘాలు పాశ్చాత్య సంగీతానికి ఇస్తున్న ప్రాధాన్యతను - శాస్త్రీయ సంగీతం పట్ల చూపుతున్న విముఖతను గూర్చి వివరిస్తూ, ఆయా సంఘాలకు రచయిత సున్నితంగా చురకలింటించిన కథ '**ఘంటసాల – కంఠశోష**' అనే కథ. అమెరికాలో తెలుగు సాహితీ సదస్సులు నిర్వహించడం ఎంతటి తలకు మించిన భారమో '**విరాళాల వేట**' అనే కథ తెలియజేస్తుంది. ఇంటికి వచ్చిన అతిథులను ఆదరించడంలో ఆంధ్రదేశంలోని తెలుగు వారికి, అమెరికాలో వున్న వారికి గల తేడాను చమత్కారంగా చెబుతుంది '**అనగనగా అమెరికాకి**' అనే కథ. అమెరికాలో వైద్యం ఎంతటి


**RDS Service Center**

**1189 Englishtown Rd, Old Bridge, NJ 08857.**

Complete car care or repair, Foreign and domestic cars.

www.Andhragarage.com, PH: (732) 723-0095



**Summer car care $49.95***

Lube oil; filter change, top off fluids
Inspect hoses and belts.
Inspect battery
Tire rotation, check tread depth,
Tire pressure, Check brakes.



**Oil Change with Filter**
Includes up to 5 quarts of oil.
Free 14 point safety check.
**ONLY $19.95**

**Brake Special**

2 Wheel front or rear brakes
Only $129.95*

***Most 2 wheel drive cars, 4 Wheel and hub type rotors, Ceramic pads, Resurface rotors extra.**

ప్రియమో '**అత్తగారూ – హార్టెటాకు**' అనే కథ హాస్యంగా వివరిస్తుంది. అమెరికాలో ఎలెక్ట్రిక్ వస్తువులను బాగు చేయించడం ఎంత ఖర్చుతో కూడుకున్న పనో '**మైక్రోవేవోపాఖ్యానం**' అనే కథ చెబుతుంది. తెలుగునేలలో వేళ్ళూరుతున్న ఏర్పాటువాద ఉద్యమాలు, వేరు కుంపటి సెగలు అమెరికాలోని తెలుగు వారిపై, అక్కడి తెలుగు సాహిత్యంపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతాయో ఊహిస్తూ రచయిత సృజియించిన హాస్యగుళిక '**ఇదెక్కడి గొడవరా బాబోయ్**' అనే కథ.

అమెరికాలోని భారతీయుల, మరి ముఖ్యంగా తెలుగువారి జీవన స్థితిగతులను హాస్య భరితంగా చక్కని కథలలో పాఠకుల ముందుంచిన సుప్రసిద్ధ అమెరికాంధ్ర కథా రచయిత శ్రీ సత్యం మందపాటి గారు. హాస్యాన్ని – వ్యంగ్యాన్ని మేళవించి చక్కని సందేశంతో కథలను సృజియించడంలో సత్యం మందపాటి సిద్ధహస్తులు. ఈయన వ్రాసిన '**అమెరికా భేతాళుడి కథలు**', '**ఎన్నారై కథలు**' మొదలైన కథా సంకలనాలు అమెరికాకు వెళ్ళబోయే వారికి దిక్సూచిలు వంటివి. కొన్ని ప్రత్యేక పాత్రలు తీసుకొని కథను కొనసాగించడం తెలుగు కథలకు కొత్తకాదు. కాశీమజిలీ కథలున్నాయి, మర్యాద రామన్న కథలున్నాయి, భట్టి విక్రమార్క పాత్రలతో భేతాళ కథలున్నాయి. ఇదే భేతాళుని పాత్రను అడ్డం పెట్టుకొని ముళ్ళపూడి వెంకటరమణ గారు '**రాజకీయ భేతాళ కథలు**'ను వ్యంగ్యంగా, హాస్య స్ఫోరకంగా వ్రాసారు. సత్యం మందపాటి గారి '**అమెరికా భేతాళుడి కథలు**' కూడా అదే జాబితాలో చేరుతుంది. సూత మహర్షి, శౌనకాది మహర్షుల సంభాషణలతో ముందుకు సాగుతూ అమెరికాలోని భారతీయుల జీవన విశేషాలను పాఠకుల ముందుంచిన కథలు '**ఎన్నారై కథలు**'. ఈ రెండు కథా సంకలనాల ముఖ్యధ్యేయం అమెరికా వాతావరణాన్ని, అక్కడి భారతీయుల మరీ ముఖ్యంగా తెలుగువారి జీవనశైలిని, వారి సమస్యలను పాఠకులకు పరిచయం చేయడమే. పోలీసులు ఇండియాలోనైనా, అమెరికాలోనైనా ఒకేలా ప్రవర్తిస్తుంటారని చురకలేస్తుంది '**పోలీసోపాఖ్యానం**' అనే కథ. అమెరికాలో గోంగూరను తినొచ్చుగానీ, నలుగురికి కంటపడేలా మాత్రం గోంగూరను పెంచరాదని '**గోంగూరోపాఖ్యానం**' అనే కథ హాస్యంగా చెబుతుంది. అమెరికాలోని ఇండియన్ కాన్సిలేట్ లో పనిచేసే ఉద్యోగుల బాధ్యతారాహిత్యాన్ని వ్యంగ్యంగా వెల్లడిస్తుంది '**సొమ్మొకడిది – సోకొకడిది**' అనే కథ. అమెరికాకి వెళ్ళిన భారతీయులు చాలా


ARE YOU OR YOUR FAMILY MEMBERS SUFFERING FROM SEIZURES OR FITS?
HAVE YOU BEEN DIAGNOSED WITH EPILEPSY?
I CAN HELP.

**GAUTAMI K. RAO, MD**

**MEDICAL DIRECTOR, COMPREHENSIVE EPILEPSY UNIT**
**ASSISTANT PROFESSOR OF EPILEPSY**
**BOARD CERTIFIED NEUROLOGY**
**JFK NEUROSCIENCES INSTITUTE**
**EDISON, NJ 08818**
**732-321-7010**

**APPOINTMENTS AVAILABLE IMMEDIATELY. CALL TODAY!**

We offer comprehensive epilepsy evaluations, at our LEVEL 4 epilepsy center, including state of the art neuroimaging, neuropsychological evaluations and epilepsy surgery.

HELP US TO HELP YOU CHANGE YOUR LIFE FOR THE BETTER
**LANGUAGES: TELEGU, HINDI, FRENCH, ENGLISH**

మంది అమెరికాలో వుండలేం, ఇండియాకి పోయి అక్కడే స్థిరపడదామని అనుకుంటూనే తమ జీవితాన్నంతా అమెరికాలోనే ఎలా గడుపుతుంటారో '**త్రిశంకు స్వర్గం**' అనే కథ తెలియజేస్తుంది. అమెరికాకి వెళ్ళిన భారతీయులు అక్కడి పద్ధతులను అనుసరించి నడుచుకోవాల్సి ఉంటుందని, లేని పక్షంలో అనేక ఇబ్బందులను పడాల్సివస్తుందని హాస్యంగా సందేశాన్నిస్తుంది '**కుడి ఎడమయితే ...!**' అనే కథ. అమెరికన్ల వర్ణవివక్షత పై రచయిత సంధించిన విమర్శనాస్త్రం '**పంటి క్రింద రాయి**' అనే కథ. భారతదేశంలో గవర్నమెంట్ ఆఫీసుల – ఉద్యోగుల పనితీరును ఎండగడుతూ సత్యం మందపాటి వ్రాసిన కథా సంకలనం '**గవర్నమెంటాలిటీ కథలు**'. ఈ సంకలనంలో కథలు నవ్వుతూ, నవ్విస్తూ పాఠకుల్ని ఆలోచింపజేస్తాయి. దాదాపు రెండు వందల ఏళ్ళు మన దేశాన్ని పాలించిన బ్రిటీషువారు బానిసత్వాన్ని భారతీయులకు నేర్పి వెళ్ళారని, ఐతే ఈ బాసియిజం అనే బానిసత్వాన్ని మన ప్రభుత్వ ఉద్యోగులు బాగా వంటబట్టించుకున్నారని చమత్కరించిన కథ '**థేంక్స్ టు ది ఇంగ్లీష్ మాన్**'. రిజిస్ట్రార్ ఆఫీసులలో జరిగే లంచాల భాగవతాన్ని ఎండగట్టిన కథ '**మంచం చెప్పిన లంచం కథ**'. కుల – మత – ప్రాంత – భాషా విభేదాలతో దేశ ప్రజలను విభజించి పబ్బం గడుపుకుంటున్న రాజకీయ నాయకులకు చివాట్లు పెట్టిన కథ '**విభజించి పాలించు**'.

తెలుగులో ఎందరో కథకులున్నా వారికథలన్నీ ఒకే తీరుగా, ఒకే స్థాయిలో జీవితంతో వ్యవహరించవు. జీవితంలో ఘటనల అవకతవకల్ని ఎగతాళి చెయ్యదలిచినా, వ్యక్తుల ప్రవర్తనల్లో వైరుధ్యాలను చూసి నవ్వుకోదలిచినా, శ్రీ చింతా దీక్షితులు, శ్రీ మునిమానిక్యం నరసింహారావు, శ్రీ భమిడిపాటి కామేశ్వరరావు వంటి వారు వ్రాసిన కథలు ఒకే విధంగా ప్రవర్తించవు. అందుకు గల ప్రధాన కారణం జీవితానికున్న లోతైన వైవిధ్యం. సత్యం గారు తానెరిగిన జీవితాన్ని రకరకాల జీవన స్థాయిలు, అనుభవ స్థాయిలు గల పాత్రల ద్వారా హాస్యంగా చిత్రించే ప్రయత్నం చేయడం ముదావహం. సత్యం గారి హాస్య కథలపై ముళ్ళపూడి వెంకటరమణ గారి ప్రభావం అధికంగా కన్పిస్తుంది. వ్యంగ్యంతో కూడిన హాస్యాన్ని సునిశితంగా కథలలో చొప్పించగల మరో ప్రముఖ అమెరికాంధ్ర కథా రచయిత శ్రీ వేలూరి వెంకటేశ్వరరావు గారు. ఈయన కథలు హాస్య ధోరణిలో ముందుకు సాగుతూ, చివరికొచ్చేసరికి చురకలంటిస్తాయి. అమెరికాలో ఉద్యోగాలు చేసే భారతీయ యువకులు ఎలాంటి వారిని తమ జీవిత భాగస్వామిగా ఎంచుకోవాలనుకుంటున్నారో '**తీన్ కన్యా**' అనే కథ చమత్కారంగా తెలియజేస్తుంది. ఉరుకుల పరుగుల అమెరికా జీవితంలో అంటు – మడి లాంటి ఆచారాలను పాటించడం ఎంత కష్టమో హాస్యంగా వివరించే ప్రయత్నం చేస్తుంది '**అంటు – అత్తగారు**' అనే కథ. అమెరికాలోని గరాజ్ సేల్ అమ్మకాల తీరుతెన్నులను "రిసైకిల్" అనే కథ వివరిస్తుంది. అమెరికాలోని కన్సల్టింగు కంపెనీలు తమ తప్పుడు లెక్కలతో, వాస్తవాలకు దూరమైన అంచనాలతో ప్రజలను కంపెనీలను బురిడీ కొట్టిస్తున్న తీరును '**భేతాళయ్య – బంగార్రాజు**' అనే కథ తెలియజేస్తుంది.

అమెరికాంధ్ర హాస్య రచయితల్లో మరొక ప్రముఖ కథా రచయిత శ్రీ చింతపల్లి గిరిజాశంకర్ గారు. ఆయన రచనల సంకలనం '**కదంబం**'. రచయితలకు పాఠకులను ఏడిపించడం సులభం కానీ, నవ్వించడమనేది అంత సులభం కాదు. ఈ కార్యాన్ని ఈ సంకలనంలో రచయిత సునాయాసంగా చేసి చూపించారు. ఈ సంకలనంలోని కథలను గిరిజాశంకర్ గారి హాస్య చతురతకు నిదర్శనాలు. రచయితకు తన పేరు తెచ్చి పెట్టిన తంటాలను గూర్చి హాస్యంగా చెప్పిన కథ '**నా పేరు గిరిజాశంకర్**'. రచయిత పేరులోని గిరిజా అనే పదం చిన్ననాటి నుండి ఆయనను ఎంతగా ఇబ్బంది పెట్టిందో, ఇతరులను ఎంతగా ఇబ్బంది పెట్టిందో ఈ కథలో రచయిత చెప్పిన తీరు పాఠకులపై హాస్యపు జల్లులను కురుపిస్తుంది. ఉద్యోగ విరమణానంతరం స్వేచ్ఛా జీవితాన్ని గడుపుదామనుకుని బోలెడు కలలు కన్న ఒక ఉద్యోగికి, ఆ కలలు నెరవేరకపోగా కొత్త బాధ్యతలు మీద పడిన వైనాన్ని చమత్కారంగా చెప్పిన కథ '**సుబ్బారావు రిటైరై పోలేదు**'. 'ఏ వృక్షం లేని చోట ఆముద వృక్షమే మహా వృక్షమని' అన్నట్లుగా రచయిత అమెరికాలో గాన గాంధర్వునిగా కీర్తినందుకోవడమనే నేపథ్యంతో వచ్చిన కథ '**నా సంగీత సాధన**'. ఈ కథలో రచయిత తన కూని రాగాలతో అమెరికాలో మంచి గాయకునిగా ప్రశంసలను అందుకోవడం, ఎంతో మంది భావి కళాకారులకు స్ఫూర్తినివ్వడమనే అంశాలను హాస్యాన్ని జోడించి రచయిత

చెప్పిన తీరు ప్రశంసనీయం. మహా పురుషుల వలె తాను కూడా స్వీయ చరిత్ర వ్రాయాలని సంకల్పించిన రచయిత అనివార్య కారణాల వల్ల ఆ సాహసానికి స్వస్తి చెప్పి, పాఠకలోకాన్ని ఏవిధంగా రక్షించారో హాస్యంగా చెప్పిన కథ '**స్వీయ చరిత్ర**'. కాలేజ్ లో చదువుకునే ఆడ పిల్లలు రోజూ ఇంటికి ఆలస్యంగా వచ్చి, ప్రైవేటు క్లాసుల వల్ల ఆలస్యమైయిందనే కారణాన్ని చెప్పారంటే వారికి పెళ్ళీడొచ్చిందని అర్థమనే వ్యంగ్య వేదాంతాన్ని చెప్పిన కథ '**ప్రైవేటు క్లాస్**'.

అమెరికాంధ్ర కథా రచయిత్రుల్లో శ్రీమతి దశిక శ్యామలాదేవి గారి కథల్లో హాస్యపు పాళ్ళు ఎక్కువగా కన్పిస్తాయి. ఆంధ్రదేశంలో పురాణం సుబ్రమణ్యశర్మ గారి '**ఇల్లాలి ముచ్చట్లు**' రచనను అనుసరిస్తూ ఈమె చేసిన అద్భుత ప్రయత్నమే '**అమెరికా ఇల్లాలి ముచ్చట్లు**'. తెలుగువారు అమెరికాకి వెళ్తున్న తొలినాళ్ళలో మధ్య తరగతి కుంటుంబం నుండి మధ్య తరగతి చదువుతో పరాయి గడ్డపై అడుగుపెట్టిన తెలుగింటి ఆడపడుచుల మనోభావాలకు – మానసిక సంఘర్షణలకు అక్షర రూపం ఈ '**అమెరికా ఇల్లాలు ముచ్చట్లు**'. ఈ కథలలో రచయిత్రి ఒకవైపు అమెరికా ముచ్చట్లు చెబుతూనే, సందర్భానుసారంగా ఒకప్పటి తన స్వదేశీ ముచ్చట్లను కూడా పాఠకుల ముందుంచుతారు. ఈ కబుర్లలన్నీ భార్యభర్తల సంభాషణలే అయినా ఎక్కడా భర్త గారి స్వభావమే గాని, స్వరూపం కనిపించదు. ఈ ముచ్చట్లు భర్తను నాజుగ్గా భర్తను మందలిస్తూ, మగ మహారాజులకు అప్పుడప్పుడు చురకలేస్తాయి. హాస్యం - వ్యంగ్యం కలగలసిన కమ్మని కబుర్లను ఈ సంకలంనం ద్వారా రచయిత్రి పాఠకుల అందించారు. అమెరికాలో తెలుగు సంస్కృతికి ప్రాణం పోసున్న ప్రాణదాతలు తామేనన్నట్లుగా వ్యవహరించే అక్కడున్న కొందరి కోతల రాయుళ్ళ పై రచయిత్రి సంధించిన వ్యంగ్యాస్త్రం '**సంఘాలు – చట్టుబండలు**'. యవ్వనంలో స్వదేశంలోని కష్టాలను తప్పించుకోవడానికి అమెరికాకి వచ్చి – వృద్ధాప్యంలో అక్కడి ఇబ్బందుల్ని తప్పించుకోవడానికి మళ్ళీ స్వదేశం వెళ్ళాలని తపిస్తున్న మగవారు కష్టాల నుండి తప్పించుకొని తిరిగే ధన్యులని రచయిత్రి సంధించిన విమర్శనాస్త్రం '**తప్పించుకు తిరుగువాడు**' అనే కథ. అమెరికాకి వచ్చిన తొలినాళ్ళలో తొలితరం తెలుగు మహిళలు ఎదుర్కొన్న వింత అనుభవాలకు హాస్యాన్ని జోడించి రచయిత్రి చెప్పిన కథ '**ఆనాటి అమెరికా అనుభవాలు**'. అమెరికాలో ఒకప్పటి తెలుగింటి ఇల్లాళ్ళకు – నేడు అమెరికాకి వస్తున్న తెలుగింటి ఇల్లాళ్ళకు గల వ్యత్యాసాన్ని '**అప్పుడు – ఇప్పుడు**' అనే కథ వివరిస్తుంది. అమెరికాలో సుఖాలను సులువుగా అందిపుచ్చుకోవచ్చని, డాలర్లను డ్రమ్ములతో నింపేసుకోవచ్చుని కోటి ఆశలతో పరాయి గడ్డపై అడుగుపెట్టిన భారతీయ మగ మహారాజులు ఎంతో అమాయకులని జాలి చూపిస్తుంది '**పూర్ మగవాళ్ళు**' అనే కథ. వివాహానంతరం భర్త వెంట అమెరికాకి వచ్చిన తెలుగు పల్లె పడుచులు అక్కడి వాతావరణం – ఆహారపు అలవాట్లును ఏవగించుకోలేక తొలినాళ్ళలో పడే అవస్థలను గూర్చి హాస్యంగా చెబుతుంది '**పల్లెటూరి పెళ్ళాం**' అనే కథ.

అమెరికాంధ్ర హాస్య కథా రచయితలలో శ్రీ డొక్కా శ్రీనివాస ఫణికుమార్ గారికి ఉన్న స్థానం విశిష్టమైనది. ఆయన చేతి నుండి జాలువారిన చక్కని, చిక్కని హాస్య కథా సంకలనం '**టేకిటీజీ**'. ఈ సంకలనం 24 నవ్వుల ఆణిముత్యాల సమాహారం. రచయిత తాను చేసే వ్యాఖ్యానం ద్వారా, కథల్లోని పాత్రల సంభాషణల ద్వారా, ఆ పాత్రల మధ్య జరిగే సన్నివేశాల ద్వారా హాస్యాన్ని గుప్పించడం ఫణికుమార్ గారి ప్రత్యేకత. అమెరికాంధ్రుల బాధలను, ఆనందాలను రచయిత ఈ కథలలో తమాషాగా చెప్పిన తీరు బాగుంది. తెలుగుభాషలోని స్వచ్ఛమైన నుడికారాన్ని, సరళమైన జాతీయాల్ని సందర్భోచితంగా కథలలో ఇమడ్చడం వల్ల ఈ కథలకు మరింత శోభ చేకూరింది. అమెరికాలోని తెలుగువారి మధ్య తరగతి జీవితంలోని సంఘటనలకు హాస్యాన్ని జోడించి, రచయిత పాఠకుల ముందుంచే తీరు ప్రశంసించదగినది. ఈ కథలలోని పాత్రలు సందర్భానుసారంగా చెప్పే సంభాషణలు రచయితకు మాతృభాష మీదున్న పట్టుకు నిదర్శనాలు. సున్నితమైన హాస్యంతో కథను ఆరంభించి, కడుపుబ్బ నవ్వించే పతాక స్థాయితో కథను ముగించడంలో ఫణికుమార్ గారు సిద్ధహస్తులు. వర్తమానంలో పోగొట్టుకున్న దాని కోసం వగుస్తూ, గతంలోని ఆణి ముత్యాలను, అపురూప ఆప్యాయతలను నెమరువేసుకోవడం ఫణికుమార్ గారి రచనల్లో కన్పించే జీవ లక్షణం. జీవంలేని కథలు వ్రాస్తున్న కథకులను గూర్చి, ఆ

కథలను ప్రచురించలేక తప్పనిసరై ప్రచురిస్తున్న పత్రికా సంపాదకులను గూర్చి, ఆ కథలకు అర్థంలేని సిద్ధాంతాలను ముడిపెట్టి విమర్శించే విమర్శకులను గూర్చి హాస్యంగా చెప్పిన కథ '**బేమ్మడూ – నల్లమేక**'. వాస్తుశాస్త్రం పై రచయిత సంధించిన వ్యంగ్య విమర్శనాస్త్రం '**శాస్త్రోక్త విధానేన...**' అనే కథ. బరువు తగ్గడం కోసం మన వాళ్ళు పడే పాట్లను గూర్చి హాస్యంగా చెప్పిన కథ '**చి.బొ.శ్రీ.ర.**'. చి.బొ.శ్రీ.ర. అంటే "చిన్ని నా బొజ్జకూ శ్రీరామరక్ష" అని అర్థం. వంట్లో కొలెస్ట్రాలును తగ్గించడం కోసం శరీరాన్ని శుష్కింపజేసుకోవడం, ఇష్టమైన ఆహార పదార్థాలను తినకుండా నోరు కట్టుకోవడం తదితర అంశాలను ఈ కథలో రచయిత హాస్యంగా చెప్పిన తీరు బాగుంది. పట్టు వదలని విక్రమార్కుని వలె రచయితను పట్టుకొని తన కవిత్వంతో హింసించే ఒకానొక హింస కవిని గూర్చి తెలియజేసే కథ '**గంధర్వ కోకిల**'. ఆడవారిలా ఇంటిపని చేయడం ఎంత కష్టమో మగవారికి తెలియజేసే కథ '**వర్కింగ్ ఫర్ హోమ్ విలాపము**'. అమెరికా వెళ్ళిన కూడా భారతీయులకు వదలని మూఢ విశ్వాసాలను గూర్చి రచయిత సంధించిన హాస్యాస్త్రం '**గుం.గుస్వామి**' అనే కథ. తెలుగు సినిమాలకు దర్శక – నిర్మాతలు పెట్టే పేర్లను గూర్చి హాస్యంగా చెప్పిన కబుర్లు '**సినిమా పేర్లు – ఒక తులనాత్మక పరిశీలన(1), (2)**' అనే కథలు. చైతన్య స్రవంతి రచనా విధానానికి హాస్యాన్ని జోడించి పాఠకుల ముందుంచిన చెక్కెర ఖలకండ '**చైతన్య స్రవంతి**' అనే కథ. రచయిత ఒకప్పటి తన పెళ్ళి సంబంధాల తంతును జ్ఞప్తికి తెచ్చుకుంటూ చెప్పిన హాస్యకబుర్లే '**పెళ్ళి నాటి ప్రమాణాలు**' అనే కథలోని ముఖ్యాంశం. తెలుగు సినిమా గజినీని గుర్తుకు తెచ్చి హాస్యాన్ని పండించిన కథ '**నేనెవరో తెలిసిపోయిందోచ్ ...**', దక్షిణాదిన విడుదలై సంచలనం సృష్టించిన రోబో సినిమాకు పేరడీగా రచయిత వ్రాసిన కథలు '**మంత్రుడు**', '**మంత్రుడు – ద ఫినాలే ...**'. వారాంతపు నిద్రా ప్రయత్నం గూర్చి రచయిత చెప్పిన '**శనివారం నాది. . . . కాదు**'కూడా ఒక చక్కని హాస్య గుళిక. ఈ కథలో పిల్లలకు చెప్పిన కృష్ణ – కుచేల కథ హాస్యభరితం. శ్రీ డొక్కా శ్రీనివాస ఫణికుమార్ గారి కొన్ని కథల నుండి జాలు వారే హాస్యం ముళ్ళపూడి, జంధ్యాల వారి హాస్యాన్ని గుర్తుకుతెస్తాయి. ఫణి




Raja Kanukollu
Broker Associate

**Need a full-time, TOP PRODUCING, award winning Real Estate Broker?**

**Put experience to your advantage..... Call Raja!**

*Fluent in Hindi, Telugu and Tamil!!*

Call Raja for a *FREE* Market Analysis....just 20 minutes of your time!

***Meet Rajagopal Kanukollu..........***

- Century 21 Centurion Honor Society
- NJAR Silver Award 2005
- 15 Years Real Estate experience
- Broker Associate
- Centurion Award Winner (1999 - 2005)
- Trained in mortgage qualification
- Insurance licensed
- Serving Middlesex & Somerset Counties
- Edison resident for 20 years

Century 21 Real Estate for Your World

John Anthony Agency
1815 Oak Tree Road
Edison, NJ 08820

Office: (732) 906-2300, x13
Cell: (732) 762-1076
rajaedison@hotmail.com


కుమార్ గారి కథలు – కబుర్లలలో కన్పించే భాష శ్రీపాద, మల్లాది వారిని స్ఫురణకుతెస్తాయి.


ఇకపోతే పుట్టింటికి పోయిన భార్య తనంతట తానే తిరిగి వచ్చేటట్లు చేయాలని ఉపాయాలను పన్ని, అవి ఫలించక చతికిలపడిన భర్తను గూర్చి పుచ్చా అన్నపూర్ణ గారి '**బ్రహ్మాస్త్రం**' అనే కథ హాస్యంగా చెబుతుంది. టి.వీ. చూడటం అనేది వ్యాపకంగా గాక వ్యసనంగా కలిగిన ఒక వ్యక్తి ఆకస్మాత్తుగా ఆ అలవాటును మానుకోవలసి వస్తే అతని ఆ అవస్థ ఎట్లుంటుందో దారా సురేంద్ర గారి '**దొరబాబు దూరదర్శిని**' అనే కథ వ్యక్తీకరిస్తుంది.

కంప్యూటర్ రంగంలో వచ్చే ఉత్థానుపాతములు వ్యక్తులపై, వ్యవస్థపై ఎలాంటి ప్రభావం చూపుతుందో అక్కిరాజు భట్టిప్రోలు గారి '**డాట్కమ్ మయోపశమన వ్రతము**' అనే కథ తెలుపుతుంది. పురాణ పాత్రలతో చమత్కారంగా ఈ కథను రచయిత నడిపించిన తీరు ప్రశంసనీయము. ఇలా చెప్పుకుంటూ పొతే చాల వున్నాయి.

యావత్ అమెరికాంధ్ర కథా సాహిత్యంలో హాస్యాన్ని సృజియించిన కథకులు చాలా తక్కువనే చెప్పాలి. అమెరికాంధ్ర కథా రచయిత్రుల కథలలో హాస్య కథలు కన్పించడం లేదు. అమెరికాంధ్ర హాస్య కథకులు తక్కువే అయినప్పటికీ, ఉన్న ఆ కొద్దిమంది చాలా సమర్ధవంతమైన కథా రచయితలని చెప్పవచ్చు. భవిష్యత్తులో కూడా ఈ హాస్య కథా ఝరి మరింత మందికి నవ్వులను పంచగలదని ఆశిద్దాం.







# CITIAIR TRAVEL
## 888.248.4697

Lowest Airfare Challenge

CITIAIR

Cheap Airfares to India
All Airlines
British Airways,Qatar,
Etihad, Emirates, Air India,
Gulf, Luftansa, and more


ASLC
ALL STATE LENDERS CORP
LICENSED CORRESPONDENT MORTGAGE LENDER - FL, NJ DOBI
$0* CLOSING
COST REFINANCE
*For qualified borrowers only.
ALL STATE LENDERS CORP.
LICENSED CORRESPONDENT MORTGAGE LENDER - FL, NJ DOBI
2088 US Hwy 130,
Monmouth Jct., NJ 08852
Ph.: 732-951-0333 Fax. 732-951-0311
www.MeriMortgage.com

**Telugu Fine Arts Society (TFAS)**
**c/o Uppala Anantha Sudhakar**
**193 Linda LN, EDISON, NJ 08820**

PRSRT STD
US Postage PAID
Permit #6
New Brunswick, NJ

**Return Service Requested**

*****************************************************************************************

*Shanthi Travel, Inc.*

194 Diamond Bridge Ave., Hawthorne, New Jersey 07506
Ph. 973-423-4444; FAX: 973-423-4459
Shanthitravel_99@yahoo.com

SATYAM SRIKONDA, PRESIDENT

Authorized ticket agent for all major airlines to
India, Europe, Asia and anywhere worldwide.

Full Service cruise, tours & travel service office -
part of American Express Travel Network of
1700 travel offices worldwide offering personalized attention.

Professional planning from beginning to end.
FEE-FREE AMERICAN EXPRESS TRAVELLERS CHECKS.
Comes with free passport and credit card replacement assistance.

Ask us about additional benefits and special prices available
for booking tours and cruises for American Express cardholders.
Experiences travel counselors to plan, assist and help
for group travel for families, reunions, and Continuing Education programs.
Hours:
Monday – Friday: 10 AM – 5 PM
Saturday: 10 AM – 12 Noon
For Emergencies Please Call:
973-423-4444 any time